**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 సంచిక : 101 బుధవారం, జూలై 10, 2024 RNI NO: APTEL16151 పేజీలు : 8 వెల: రూ.2


## డ్రైపోర్టుకు మచిలీపట్నం పోర్టుతో అనుసంధానం

### దీనికోసం హైస్పీడ్ ఎక్స్‌ప్రెస్ వే నిర్మించాలి

### ఢిల్లీ ఎన్‌హెచ్ఏఐ ఉన్నతాధికారుల ముందు సీఎం రేవంత్ ప్రతిపాదన



హైదరాబాద్: సముద్ర తీరం లేని తెలంగాణలో ఏర్పాటు చేసే డ్రైపోర్టును మచిలీపట్నం పోర్టుతో అనుసంధానించేలా హైస్పీడ్ ఎక్స్‌ప్రెస్ వే నిర్మించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎన్‌హెచ్ఏఐ (జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ) ఉన్నతాధికారులను కోరారు. తెలంగాణలో నిర్మిస్తున్న జాతీయ రహదారులకు అడ్డంకిగా ఉన్న చిక్కుముడులను తొలగించే అంశాలపై చర్చించేందుకు ఢిల్లీ నుంచి ప్రత్యేకంగా వచ్చిన ఎన్‌హెచ్ఏఐ ఉన్నతాధికారుల బృందం మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఆయన నివాసంలో కలిసింది. బుధవారం ఆ బృందంతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించాల్సి ఉన్నప్పటికీ, తనను మంగళవారం కలిసిన అధికారులతో కొన్ని ముఖ్యమైన అంశాలపై ఆయన చర్చించారు. తెలంగాణలో నిర్మిస్తున్న రోడ్లకు సంబంధించిన సమస్యలను తమ స్థాయిలో పరిష్కరించదగ్గవాటిని పరిష్కరిస్తామని, భూసేకరణ అంశాలను కొలిక్కి తెస్తామని వారికి సీఎం హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా డ్రైపోర్టుకు బందరు పోర్టుతో కనెక్టివిటీ ప్రతిపాదనపై చర్చించారు. అలాగే

(మిగతా 2వ పేజీలో)



## భక్తులను నిలువు దోపిడీ చేస్తున్న సి ఆర్ వో ఆఫీస్ సిబ్బంది!

ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఈ ఆలయానికి వేల సంఖ్యలో భక్తులు వస్తూ ఉంటారు,

భక్తులకు రోజురోజుకి ఇబ్బందులు ఎదురవుతున్నాయి ,

సి .ఆర్ .వో ఆఫీసులో పనిచేసే సిబ్బందిపై ఎందుకు అంత ప్రేమ

సిబ్బంది చేస్తున్న దోపిడీలో ఉన్నదికారులకు వాటాలు అందుతున్నాయా

అందుకే ఉన్నతాధికారులు స్పందించడం లేదా అని భక్తులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

ఏ అధికారి వాటా ఎంత. ఇంతా జరుగుతున్నా ఉన్నతాధికారులు ఎందుకు మౌనం వహిస్తున్నారు.

ఉన్నతాధికారుల మౌనం వెనుక రహస్యం ఏమిటి.

వీరూ చేసే అవినీతిలో ఏ అధికారికైన వాటాలు ఉన్నాయా అనుమానం వ్యక్తం చేస్తున్న భక్తులు.

అధికారి అండదండలతోనే వీళ్ళు ఎంత విచ్చలవిడిగా భక్తులను దోపిడీ చేస్తున్నారా



జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ప్రతినిధి జూలై 9 : దేవస్థానములో పనిచేసే ఉద్యోగులను ప్రతి మూడు నెలలకు ఒకసారి స్థాన చలన చేసే దేవస్థానం అధికారులు , ఆరు నెలలు పూర్తయి ఏడో నెల గడుస్తున్నా కానీ సి .ఆర్ .ఓ . ఆఫీస్ సిబ్బందిని మాత్రం ఎందుకు మార్చడం లేదు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా లో ఎంతో ప్రసిద్ధి చెందిన ద్వారకా తిరుమల చిన్న వెంకన్న గా పిలవబడే ఈ ద్వారకాతిరుమల కొండపైన పెళ్లిళ్లు జరిపించుకోవడం కోసం వచ్చు భక్తులకు అవసరమయ్యే పూలమండపాల, భోజనాల క్యాటరింగ్, వంటివి ఈ సి.ఆర్.వో ఆఫీస్ లో పనిచేసే సిబ్బంది తమకు నచ్చిన వ్యాపారస్తులతో కుమ్మక్కయి ఆ వ్యాపారస్తులనుండి

(మిగతా 2వ పేజీలో)



## ప్రజలకు మేలు చేసేలా విద్యుత్ సంస్కరణలు

టారిఫ్ తగ్గించేలా చర్యలు తీసుకుంటాం

సౌర విద్యుత్ ఉత్పత్తిని ప్రోత్సహిస్తాం

విద్యుత్ రంగాన్ని దెబ్బతీసిన గత ప్రభుత్వం

శ్వేతపత్రం విడుదలలో సిఎం చంద్రబాబు నాయుడు

అమరావతి : నాణ్యమైన విద్యుత్ ఇవ్వడంతో పాటు, కోతలు లేకుండా, భారం పడకుండా విద్యుత్ సరపరా చేయడం ప్రభుత్వం ముందున్న సవాలని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. ఇందుకోసం ప్రయత్నిస్తున్నామని అన్నారు. ధ్వంసమైన విద్యుత్ రంగాన్ని గాడిలో పెడితేనే ఇది సాధ్యమని అననారు. భావితరాల భవిష్యత్‌ను గత ప్రభుత్వం ఎలా దెబ్బతీసిందో చెప్పి, ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకే శ్వేతపత్రం విడుదల చేస్తున్నట్టు ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.

## భారత్‌ను మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దుతా

### పదేళ్లలో 40 వేల కి.మీ. రైల్వే లైన్లను ఎలక్ట్రిఫికేషన్ చేశాం

### పదేళ్లలో జరిగిన అభివృద్ధి కేవలం ట్రైలర్ మాత్రమే

### మాస్కోలో ఎన్నారైల సదస్సులో ప్రధాని మోడీ



మాస్కో : రాబోయే ఐదేళ్ల పదవీకాలంలో భారత్‌ను మూడో అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా మారుస్తామని ప్రధాని మోదీ అన్నారు. గత పదేళ్లలో భారత్ ఎంతగానో పురోభివృద్ధి సాధించిందని అననారు. ఇటీవలే మూడోసారి ప్రధానిగా ప్రమాణస్వీకారం చేశానని, మూడు రెట్ల వేగంతో పని చేయాలని నిర్ణయించుకున్నానని అన్నారు. మంగళవారం రష్యా రాజధాని మాస్కోలో ప్రవాస భారతీయులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఇక్కడికి తాను ఒక్కడినే రాలేదని, 140 కోట్ల మంది భారతీయుల ప్రేమను వెంట తీసుకొని వచ్చానని వ్యాఖ్యానించారు. పదేళ్లలో జరిగిన అభివృద్ధి జస్ట్ ట్రైలర్ మాత్రమే అన్నారు దేశం మారుతోందని ప్రపంచమంతా (మిగతా 2వ పేజీలో)



## రాహుల్ తీరుపై మండిపడ్డ బిఆర్ఎస్ నేత కెటిఆర్

### రాజ్యాంగ ప్రతిని చూపడం కాదు..

### దానిని ఆచరించి గౌరవించాల్సిన బాధ్యత మీదే

### ఫిరాయింపులను ప్రోత్సహిస్తూ..రాజ్యాంగానికి అపహాస్యం

### తెలంగాణలో ఫిరాయింపులపై సుప్రీం తలుపు తడతాం

న్యూఢిల్లీ రాజ్యాంగ ప్రతిని పట్టుకుని మాట్లాడుతున్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్.. రాజ్యాంగ వ్యతిరేక పార్టీ ఫిరాయింపులపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని బిఆర్ఎస్ ప్రశ్నించింది. తెలంగాణలో నిర్లజ్జగా పార్టీ ఎమ్మెల్యేలను, ఎమ్మెల్సీలను కాంగ్రెస్‌లో చేర్చుకుంటున్నా..రాజ్యాంగ చట్టాలు గుర్తుకు రావడం లేదా అని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటి రామారావు ప్రశ్నించారు. మాజీమంత్రి హరీష్‌రావు, రాజ్యసభ సభ్యులు కెఆర్ ఉరేవ్ రెడ్డిలతో కలసి ఆయన ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు.

# డ్రైపోర్టుకు మచిలీపట్నం పోర్టుతో అనుసంధానం

హైదరాబాద్-విజయవాడ మధ్య గ్రీన్‌ఫీల్డ్ హైవే మంజూరు కోసం ఏపీ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను ప్రస్తావించారు. రీజినల్ రింగ్‌రోడ్డు ప్రాజెక్టును భారత్‌మాల పరియోజనలో భాగంగా చేపట్టాలని ఇటీవల తాను ప్రధానికి సూచించిన విషయాన్ని వారి ముందు ప్రస్తావించారు. ఓఆర్‌ఆర్-ఆర్‌ఆర్‌ఆర్ మధ్య 12 రేడియల్ రోడ్లు వస్తాయని, వాటి మధ్య పలు క్లస్టర్లు, శాటిలైట్ టౌన్‌ప్స్ నిర్మిస్తామని వెల్లడించారు. వెంటనే రీజినల్ రింగ్ రోడ్డు పనులను, మన్నెగూడ జాతీయ రహదారి విస్తరణ పనులను ప్రారంభించాలని కోరారు. హైదరాబాద్-కల్వకుర్తి పనులను పూర్తిచేస్తే తిరుపతికి 70 కి.మీ. దూరం తగ్గుతుందని పేర్కొన్నారు. మంచిర్యాల-వరంగల్- ఖమ్మం-విజయవాడ రోడ్డుకు సంబంధించిన భూమి అప్పగింత, ఆర్మూరు-జగిత్యాల-మంచిర్యాల భూసేకరణకు ప్రజాభిప్రాయ సేకరణ సమావేశం ఏర్పాటు, వరంగల్-కరీంనగర్ రహదారి నిర్మాణానికి చెరువు మట్టి, ఫ్లైయాష్ సేకరణ, కాళ్లకల్-గుండ్లపోచంపల్లి రహదారి ఆరు వరసల విస్తరణకు భూ సేకరణ, జాతీయ రహదారుల నిర్మాణంలో విద్యుత్ సంస్థలతో తలెత్తుతున్న సమస్యల పరిష్కారం, ఖమ్మం-దేవరపల్లి, ఖమ్మం-కోదాడ రహదారుల నిర్మాణంలో పోలీసు భద్రత ఏర్పాటు.. తదితర అంశాలను ఎన్‌హెచ్‌ఐఏ అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తెచ్చారు. ఆయా అంశాలపై బుధవారం సమగ్రంగా సమీక్షించనున్నారు. ఆయా జిల్లాల కలెక్టర్లు, అటవీ శాఖ అధికారులు కూడా ఈ భేటీలో పాల్గొననున్నారు. పలు సమస్యలకు ఈ సమావేశంలో పరిష్కారం దొరికే అవకాశం ఉంది.



## సొంత జిల్లాలో సిఎం రేవంత్ పర్యటన

మహబూబ్‌నగర్ : వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా మహబూబ్ నగర్ కలెక్టరేట్ ఆవరణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొక్కలు నాటారు. జిల్లాలో పలు అభివృద్ధి పనులకు సిఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. జిల్లాలో మొత్తం 396.09 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టగా రూ.353.66 కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఎంవిఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రూ.10 కోట్లతో బాలికల హాస్టల్ నిర్మాణం, దేవరకద్రలో రూ.6.10కోట్లతో ప్రభుత్వ డిగ్రీ కళాశాల నిర్మాణం, మహబూబ్ నగర్ రూరల్ లో రూ.3.25 కోట్లతో కెజివిబి భవన నిర్మాణం, గండీడ్ లో రూ.6.20 కోట్లతో కెజివిబి భవన నిర్మాణం, పాలమూరు యూనివర్సిటీలో రూ.13.44 కోట్లతో టిపి, అకాడామిక్ బ్లాక్, గ్యాలరీ పనులు, మహబూబ్ నగర్ మున్సిపాలిటీలో రూ.37.87 కోట్లతో సిసి రోడ్లు, స్టోరేజ్ ట్యాంక్ నిర్మాణం, మహబూబ్ నగర్ మున్సిపాలిటీలో రూ.276.80 కోట్లతో ఎస్ టిపి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. పాలమూరు యూనివర్సిటీలో రూ.42.40 కోట్లతో వివిధ అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మంత్రులు జూపల్లి కృష్ణారావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, సిఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, చిన్నారెడ్డి, ఎంపి మల్లు రవి, ఎమ్మెల్యేలు, అధికారులు పాల్గొన్నారు. అనంతరం మహబూబ్‌నగర్ కలెక్టర్‌లో అధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్ష నిర్వహించారు. 2025 డిసెంబర్‌లోపు కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తి చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టాలని, క్షేత్రస్థాయిలో పరిశీలించి యాక్షన్ ఎ÷-లాన్ రూపొందించాలని సూచించారు. గ్రీన్ ఛానెల్ ద్వారా నిధుల విడుదలకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ప్రతి నెలా ప్రాజెక్టు పనుల్లో పురోగతిపై సమీక్ష నిర్వహించాలని నిర్ణయించారు.

## కనకదుర్గమ్మ సేవలో మంత్రులు భట్టి, శ్రీధర్‌బాబు

విజయవాడ,జూలై9 : ఇంద్రకీలాద్రిపై కొలువైన కనకదుర్గమ్మను తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్‌బాబు మంగళవారం దర్శించుకున్నారు. వేదపండితులు వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయించిన తర్వాత ఆశీర్వచనం చేశారు. అనంతరం అమ్మవారి చిత్రపటం, శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు. సోమవారం మంగళగిరిలో నిర్వహించిన వైఎస్సార్ 75వ జయంతి సభలో తెలంగాణ మంత్రులు భట్టి విక్రమార్క, శ్రీధర్‌బాబు పాల్గొన్న విషయం తెలిసిందే. దర్శనానంతరం భట్టి మాట్లాడుతూ 'ఎన్నో ఆశలు, ఆకాంక్షలతో తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రం ఇందిరమ్మ రాజ్యం, ప్రజాప్రభుత్వ పాలనలో సుభిక్షంగా, సురక్షితంగా ఉండాలని అమ్మవారిని మొక్కుకున్నాను. ప్రపంచంతో పోటీపడి అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలా చూడాలని అమ్మవారిని వేడుకున్నాను. ప్రపంచంలోని తెలుగు ప్రజలందరూ సుఖ సంతోషాలతో చల్లగా ఉండే విధంగా దీవించాలని అమ్మవారిని కోరాను. తెలంగాణ రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి పాడి పంటలతో రైతులు, అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో విలసిల్లాలని ప్రార్థించాను' అని తెలిపారు.

# భక్తులను నిలువు దోపిడీ చేస్తున్న సిఆర్‌వో ఆఫీస్ సిబ్బంది!

20% కమిషన్ తీసుకుని తమకు నచ్చిన వారికి ఇస్తున్న చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న అధికారులపై గత రెండు వారాలు గా ఎన్నో పత్రికలో ఒక కథను ఇచ్చిన సరే ఇప్పటివరకు కూడా ఈ కథనంపై ఏ విధముగా చర్యలు తీసుకోకుండా ఆలయ ఈవో ఉన్నారంటే ఏమనుకోవాలి లంచాల మత్తులో అధికారులు ఉన్నారా అని భక్తులకు అనుమానాలు వస్తున్నాయి. వ్యాపారస్తులతో కుమ్మక్కయి భక్తులను నిలువు దోపిడీ చేస్తున్న ద్వారకాతిరుమల దేవస్థానం సి.ఆర్.ఓ ఆఫీస్ సిబ్బంది ఆరు నెలలు గడుస్తున్నా కానీ కనీసం విధులు కూడా మార్చుకుండా యధావిధిగా అదే స్థానంలో కొనసాగించడంపై సర్వత్ర పలు సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. తమకు నచ్చిన వ్యాపారస్తులతో కుమ్మక్కయి భక్తులను నిలువు దోపిడి చేస్తూ వేలకు వేలు తమ జేబులు నింపుకుంటున్నారని ఎన్నో పత్రికలు ప్రచురణ వచ్చినప్పటికీ స్పందించని ఉన్నత అధికారులు. ఇలా ఎన్ని రోజులని భక్తులు వాపోతున్నారు. ద్వారకాతిరుమల దేవస్థానంలో సాధారణంగా ప్రతి మూడు నెలలకి ఒకసారి దేవస్థానంలో పనిచేసే సిబ్బందిని స్థాన చలన అధికారులు వీరిని మాత్రం ఆరు నెలలు గడిచినా కానీ స్థానచలనం చేయకుండా అదే స్థానంలో కొనసాగిస్తూ ఉంచడం పట్ల సర్వత్ర పలు సందేహాలు వస్తున్నాయి. సి.ఆర్.ఓ ఆఫీస్ లో వీళ్ళు చేసే అవనీతిలో ఇంకా ఏ




అధికారులకైనా భాగం ఉందా అని పలు సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికైనా ద్వారకాతిరుమల దేవస్థానం ఈవో దీనిపై దృష్టి పెట్టి అవినీతికి అలవాటు పడిన సిబ్బందిని స్థాన చలన చేయాలంటూ భక్తులు గ్రామస్తులు కోరుకుంటున్నారు..

# కేఆర్‌ఎంబీ పరిధిలోకి కృష్ణా ప్రాజెక్టులు

న్యూఢిల్లీ,జూలై9 : కృష్ణానది పరివాహక ప్రాంతంలోని ప్రాజెక్టులను కేఆర్‌ఎంబీ పరిధిలోకి తీసుకువచ్చే అంశంపై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. శ్రీశైలం, నాగార్జున సాగర్ ప్రాజెక్టుల నుంచి విద్యుత్ ఉత్పత్తి, ఇతర అవసరాలకు అనుమతులు లేకుండా నీటిని వినియోగిస్తున్న విషయంపై ఆంధ్రప్రదేశ్ గతంలో పిటిషన్ దాఖలు చేసింది. ఆ పిటిషన్‌ను జస్టిస్ అభయ్ ఎస్ ఒఖా, జస్టిస్ అగస్టీన్ జార్జ్ మాసి నేతృత్వంలోని ధర్మాసనం విచారించింది. ఈ విషయంపై కేంద్రం నుంచి తగిన ఆదేశాలు తీసుకుని తాజాగా అఫిడవిట్ దాఖలు చేస్తామని అదనపు సొలిసిటర్ జనరల్ ఐశ్వర్య భాటియా కోర్టుకు తెలిపారు. కృష్ణా పరివాహక ప్రాజెక్టులను కేఆర్‌ఎంబీ పరిధిలోకి ఇవ్వడం తమకు సమ్మతమేనని ఆంధ్రప్రదేశ్ గతంలోనే చెప్పింది. ఇదే అంశంపై విముఖత వ్యక్తం చేస్తూ తెలంగాణ ప్రభుత్వం అఫిడవిట్ దాఖలు చేసింది. ఈ నేపథ్యంలో రెండు ప్రభుత్వాల అభిప్రాయాలకు అనుగుణంగా కేంద్రం నిర్ణయం తీసుకోవాల్సి ఉందని ఇరు రాష్ట్రాల న్యాయవాదులు అన్నారు. అయితే నోటిఫికేషన్ జారీ చేయడానికి కొన్ని సాంకేతిక కారణాలు ఉన్నాయని కేంద్రం (కేఆర్‌ఎంబీ) తరఫు అదనపు సొలిసిటర్ జనరల్ తెలిపారు. ఈ విషయంలో కేంద్రం నుంచి తగిన సూచనలు, ఆదేశాలు తీసుకోవాల్సి ఉందని కోర్టుకు వివరించారు. ఈ వాదనలు విన్న అత్యున్నత న్యాయస్థానం తదుపరి విచారణను ఆగస్టు 20కి వాయిదా వేసింది. ఆలోపు అఫిడవిట్ దాఖలు చేయాలని కేంద్రానికి ఆదేశాలు జారీ చేసింది.



## రేపు ఆర్థికవేత్తలతో మోదీ సమావేశం



కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 2024-25 బడ్జెట్‌ను జూలై 23న లోక్‌సభలో ప్రవేశపెట్టనున్నారు. అంతకంటే ముందు ప్రధాని మోదీ బడ్జెట్‌కు సంబంధించి అభిప్రాయాలు, సూచనలను సేకరించేం దుకు ప్రముఖ ఆర్థికవేత్తలతో గురువారం సమావేశమవుతారని ప్రభుత్వ సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. ప్రధానమంత్రి సమావేశానికి ఆర్థికవేత్తలు, వివిధ రంగాల నిపుణులతో పాటు నీతి ఆయోగ్ వైస్ చైర్మన్ సుమన్ బేరీ, ఇతర సభ్యులు కూడా హాజరుకానున్నారు. కాగా త్వరలో ప్రవేశపెట్టబోయే బడ్జెట్ మోదీ3.0 మొదటి బడ్జెట్. ఇందులో ప్రధానంగా 2047 నాటికి భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చడానికి రోడ్ మ్యాప్‌ను రూపొందించనున్నట్లు సమాచారం. ప్రెసిడెంట్ ద్రౌపది ముర్ము గత నెలలో పార్లమెంటు ఉభయ సభలను ఉద్దేశించి చేసిన ప్రసంగంలో, సంస్కరణల వేగాన్ని వేగవంతం చేయడానికి ప్రభుత్వం చారిత్రాత్మక చర్యలతో ముందుకు వస్తుందని సూచించారు. ప్రభుత్వం విధానాలు భవిష్యత్తు దృష్టికి బడ్జెట్ సమర్థవంతమైన పత్రంగా ఉంటుందని అన్నారు. నిర్మల సీతారామన్ ఇప్పటికే రాబోయే బడ్జెట్‌పై ఆర్థికవేత్తలు, భారతీయ పరిశ్రమలకు చెందిన నిపుణులతో చర్చలు జరిపారు. ఇందులో పలువురు నిపుణులు తమ అభిప్రాయాలను తెలియజేస్తూ.. వినియోగాన్ని పెంచడానికి, ద్రవ్యోల్బణాన్ని నియంత్రించడానికి, ఆర్థిక వృద్ధిని వేగవంతం చేయడానికి చర్యలతో ముందుకు రావడానికి సామాన్యులకు పన్ను మినహాయింపు ఇవ్వాలని కోరారు.



## మహిళలకు హామీలిచ్చి మోసం చేస్తారా

హైదరాబాద్,జూలై9 : ఇందిరాగాంధీ అధికారంలో ఉన్నప్పుడు కూడా తెలంగాణ మహిళలకు ఇంత అన్యాయం జరగలేదని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని ధర్నాచౌక్ వద్ద భాజపా మహిళా మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో ఆయన పాల్గొని మాట్లాడారు. మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించిన ఘనత భాజపాదేనన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయలేని అనేక హామీలు ఇచ్చిందని విమర్శించారు. మహిళలకు ప్రతి నెల రూ.2,500 ఇస్తామన్న రేవంత్ ప్రభుత్వం.. వారికి రూ.20 వేల బాకీ ఉందని తెలిపారు. వృద్ధులకు రూ.4 వేల పింఛన్ ఎప్పటి నుంచి ఇస్తారని ప్రశ్నించారు. 'కల్యాణలక్ష్మి కింద రూ.లక్షతో పాటు తులం బంగారం ఇస్తామన్నారు.. ఇవ్వలేదు. మహిళలకు ఉచిత ప్రయాణం ఇచ్చి.. బస్సులు తగ్గించారు. తెలంగాణ ఆడబిడ్డల తరఫున ప్రశ్నించే బాధ్యత మేం తీసుకున్నాం. హామీల అమలు కోసం సీఎంపై ఒత్తిడి తెస్తాం. కర్ణాటకలో కూడా హామీలు అమలు చేయట్లేదు. రాష్ట్రంలో ఆర్‌ఆర్ ట్యాక్స్ విధిస్తున్నారు. రాహుల్ గాంధీ పర్యటనల కోసం పన్నులు ఉపయోగిస్తున్నారు. హామీలు ఎప్పటి నుంచి అమలు చేస్తారని ప్రశ్నిస్తున్నా. పథకాల పేరుతో తెచ్చిన అప్పులు ఏం చేస్తున్నారు? మహిళలపై సీఎంకు గౌరవం ఉంటే బెల్ట్ షాపులు మూయించాలి. రాష్ట్రం ఏర్పాటై పదేళ్లయినా కొత్త రేషన్‌కార్డులు ఇవ్వలేదు. దీంతో మహిళలు గ్యాస్ కనెక్షన్లు తీసుకోలేకపోతున్నారు. కొత్త రేషన్ కార్డులు ఇస్తే రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చే నష్టం ఏంటని, తెల్ల రేషన్‌కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రధాని మోదీ 5 కిలోల బియ్యం ఉచితంగా ఇస్తున్నారని కిషన్‌రెడ్డి తెలిపారు.

# భారత్‌ను మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దుతా

(మొదటి పేజీ తరువాయి)

గర్విస్తోందన్నారు. విదేశాల్లో ఉంటున్న భారతీయులు దేశాన్ని చూసి గర్విస్తున్నారని చెప్పారు. మహిళలను లక్షాధికారులను చేస్తున్నామన్నారు. భారత్‌లో పేదల కోసం 3 కోట్ల ఇళ్లు నిర్మిస్తున్నామని చెప్పారు. భారత్ జీ20 సదస్సును సమర్థవంతంగా నిర్వహించిందన్నారు. కోవిడ్ సంక్షోభాన్ని సమర్థవంతంగా ఎదుర్కొన్నామని చెప్పారు. భారత్ ను ప్రపంచంలోనే బలమైన ఆర్థిక వ్యవస్థగా మార్చామన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద హెల్త్ ఇన్సురెన్స్ స్కీంను అమలు చేస్తున్నామని తెలిపారు. 2024కు ముందు దేశం నిరాశతో ఉండేది.. ఇపుడు ఆత్మవిశ్వాసంతో నిండి ఉందన్నారు. డిజిటల్ పేమెంట్స్ తో కొత్త రికార్డులు సృష్టిస్తున్నామని చెప్పారు మోదీ. ప్రపంచంలోనే ఎత్తైన ప్రదేశంలో రైల్వే బ్రిడ్జి నిర్మించామని.. పదేళ్లలో 40 వేల కి.మీ. రైల్వే లైన్లను ఎలక్ట్రిఫికేషన్ చేశామని, ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రైల్వే బ్రిడ్జి నిర్మించామని పేర్కొన్నారు. దేశ అభివృద్ధిలో140 కోట్ల మంది భారతీయుల పాత్ర ఉందన్నారు. టీ20 వరల్డ్ కప్ గెలిచి దేశం సంబురాలు చేసుకుంది.. చివరి వరకు టీమిండియా పోరాడింది. ఓటమి ఒప్పుకోని వారినే విజయం వరిస్తుందన్నారు. భారత్ రష్యా మధ్య సంబంధాలు ఎప్పటికీ కొనసాగుతూనే ఉంటాయన్నారు. 10 సంవత్సరాలలో సెమీకండక్టర్ల నుంచి ఎలక్ట్రానిక్ తయారీ, గ్రీన్ హైడ్రోజన్ నుంచి ఎలక్ట్రిక్ వాహనాల వరకు ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాల వరకు మరింత వేగంగా అభివృద్ధి చెందబోతున్నామని చెప్పారు. సవాళ్లను స్వీకరంచడంలో భారత్ ముందంజలో ఉంటుందన్నారు. ఏ దేశానికి సాధ్యం కాని విధంగా చంద్రయాన్ ప్రయోగం చేశాం. చంద్రుని దక్షిణ ధ్రువంపై అడుగుపెట్టిన తొలి దేశంగా గుర్తింపు పొందాం. డిజిటల్ లావాదేవీల్లో ప్రపంచంలోనే నంబర్‌వన్‌గా ఉన్నాం. స్టార్టప్‌ల్లో ప్రపంచంలోనే మూడో స్థానానికి చేరుకున్నాం. 2014లో వందల్లో ఉన్న స్టార్టప్‌లు నేడు లక్షల్లోకి చేరాయి. భారత్ రికార్డు స్థాయిలో పేటెంట్లను సాధిస్తోంది. ప్రపంచంలో అతిపెద్ద ఆరోగ్యబీమా వ్యవస్థ భారత్‌లో ఉంది. భారత్‌ను ప్రపంచంలో మూడో ఆర్థికవ్యవస్థగా నిలబెడతాను. మన ఆర్థిక వ్యవస్థ ప్రపంచంలోనే పటిష్టమైంది అని వివిధ రంగాల్లో భారత్ సాధిస్తోన్న విజయాలను ప్రస్తావించారు. భారత్ ఘనతను ప్రపంచం గుర్తించకతప్పని పరిస్థితి తెచ్చామని వ్యాఖ్యానించారు. భారత యువతే దేశ నిజమైన ఆస్తి అని, ఆత్మవిశ్వాసం దేశానికి అతిపెద్ద ఆయుధమని అన్నారు. ఉక్రెయిన్-రష్యా యుద్ధం వేళ.. భారత విద్యార్థులు చిక్కుకుపోతే, వారిని కాపాడటంలో పుతిన్ సహకరించారని మోదీ గుర్తుచేశారు. ఈసందర్భంగా ఆయనతో పాటు రష్యా ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. భారత్-రష్యా నమ్మకమైన మిత్రులు. పరస్పర విశ్వాసం, గౌరవం ఆధారంగా ఈ స్నేహం కొనసాగుతోంది. రష్యాలో చలికాలంలో ఉష్ణోగ్రతలు మైనస్‌ల్లోకి పడిపోయినా, మన బంధం మాత్రం ఎప్పుడూ ప్లస్‌లోనే ఉంటుంది. మన స్నేహాన్ని ఆహ్లాదంగా ఉంచుతుంది. ఇప్పటివరకు నేను ఆరుసార్లు రష్యాలో పర్యటించాను. పుతిన్‌తో 17 సార్లు భేటీ అయ్యాను అని తెలిపారు. ఇకపోతే మోదీ, పుతిన్ 22వ భారత్-రష్యా వార్షిక సదస్సులో పాల్గొంటారు. ఈ సందర్భంగా ఇరు దేశాల మధ్య ద్వైపాక్షి సంబంధాలు, వాణిజ్యం, ఇంధన, రక్షణ రంగాల్లో సహకారానికి ఉన్న అవకాశాలపై చర్చలు జరపనున్నారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా సోమవారం సాయంత్రం రష్యాకి చేరుకున్నారు. రష్యా రాజధాని మాస్కోలో ప్రధాని విమానం ల్యాండ్ కాగానే అక్కడి అధికారులు మోదీకి రెడ్ కార్పెట్ వేసి సాదర స్వాగతం తెలిపారు. దాండియా, గర్బా నృత్యాలతో రష్యా అధికారులు ఆయనకు వెల్‌కం చెప్పారు. ఈ పర్యటనలో భారత్, రష్యాల మధ్య పలు ముఖ్యమైన ఒప్పందాలు కుదుర్చుకునే అవకాశం ఉంది. ఈ సమావేశం ప్రభావం ప్రపంచవ్యాప్తంగా ఉండే అవకాశం ఉంది. అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ నుండి చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో పాటు జెలెన్స్కీ నుండి నాటో వరకు ప్రతి ఒక్కరూ ఈ సమావేశంపై దృష్టి పెట్టారు. 2025 నాటికి భారత్, రష్యాల మధ్య వాణిజ్య సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవాలని ఇరు దేశాలు లక్ష్యంగా పెట్టుకున్నాయి. రష్యా 2025 నాటికి 50 బిలియన్ డాలర్లు పెట్టుబడి పెట్టనుంది. ప్రధానమంత్రి నరేంద్రమోదీ, రష్యా అధ్యక్షుడు పుతిన్ మధ్య పలు అంశాలపై చర్చలు జరగనున్నట్లు తెలుస్తోంది. వాటిలో ప్రధానంగా ÷టైర్ జెట్ ÷ూజ-57పై ఒప్పందం. భారతదేశంలో యాంటీ ట్యాంక్ షెల్స్‌ను తయారీ పరిశ్రమకు సంబంధించి ఒప్పందం చేసుకునే అవకాశం ఉంది. మ్యాంగో ఆర్మర్-పియర్సింగ్ ట్యాంక్ రౌండ్ ఫ్యాక్టరీ డీల్, సైనిక లాజిస్టిక్స్ ఒప్పందంపై చర్చ, ప్రాంతీయ, ప్రపంచ భద్రతకు ప్రాధాన్యత, ఉక్రెయిన్-రష్యా యుద్ధంపై చర్చ, రక్షణ, చమురు, గ్యాస్‌కు సంబంధించిన అంశాలపై ఇద్దరు నేతలు చర్చించనున్నారు.

## వర్షాకాలం రోడ్డు గుంతలతో వాహనదారుల ఇబ్బందులు ప్రమాదాలు జరిగితే బాధ్యులు ఎవరు?



జనసముద్రం : జూలై 9 ( పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ )వర్షాకాలం మొదలైంది వర్షాలు కురవడంతో పెద్దపల్లి జిల్లా కేంద్రంలో రోడ్డుపై ఏర్పడిన గుంతల్లో వర్షం నీరు నిలిచి వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారని నాణ్యత కారణాల లోపంతో గాని మరే ఇతర కారణాల లోపంతో గాని పెద్దపల్లి పట్టణంలోని అమర్ నగర్ లో రోడ్డుపై ఏర్పడిన గుంతలో నిలిచిన వర్షం నీరు వలన , పెద్దపల్లి నుండి మంథనికి వెళ్లే రాజీవ్ రహదారిలో రైల్వే ఫ్లైఓవర్ పైన మధ్యలో ఏర్పడిన గుంత కారణంగా , రైల్వే ఫ్లైఓవర్ నుండి పెద్దపల్లి వైపుగా కింది కి వాహనాలు వెళ్లే మార్గంలో ఏర్పడిన గుంత కారణంగా ఇలా ఏర్పడిన గుంతలలో వర్షపు నీరు నిలవడం వలన జిల్లా కేంద్రానికి వచ్చే వాహనాదారులకు పట్టణంలో తిరిగే వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారని అట్టి గుంతలను సంబంధిత శాఖ అధికారులు గాని కాంట్రాక్టర్లు గాని స్పందించి సకాలంలో పూడ్చాలని లేని పక్షంలో ప్రజలకు వాహనదారులకు ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని జిల్లాకు చెందిన స.హా.చట్టం కార్యకర్త , సోషల్ వర్కర్ బొబ్బిలి సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు.



## ఉపాధ్యాయ పోస్టులు పెంచాలని డి వై ఎఫ్ ఐ ఆధ్వర్యంలో మెమోరాండం

చౌటుప్పల్ జనసముద్రం: న్యూస్ జులై 9ఉపాధ్యాయ పోస్టులు పెంచి డిఎస్సి పరీక్షలు నిర్వహించాలని, గ్రూప్ 2 పరీక్షలకు గడువు పొడిగించాలని చౌటుప్పల్ ఆర్డీఓ శేఖర్ రెడ్డికి డి వై ఎఫ్ ఐ ఆధ్వర్యంలో మెమోరాండం అందించడం జరిగింది.ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె మధు కృష్ణ, జిల్లా కమిటీ సభ్యులు రత్నం శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించేందుకు ఉపాధ్యాయ పోస్టులను పెంచి డీఎస్సీ పరీక్ష నిర్వహించాలని, వెనువెంటనే గ్రూప్ 2 పరీక్షలు కూడా నిర్వహించకుండా లక్షల రూపాయలకు కోచింగ్ సెంటర్లో ఖర్చుపెట్టి సంవత్సరాల తరబడి పరీక్షల సిద్ధమవుతున్న వేళ నిరుద్యోగులను అయోమయం గురి చేస్తున్నారని అన్నారు డీఎస్సీ, గ్రూప్ 2 మధ్యలో పరీక్షలకు సమయం ఇవ్వకుండా పరీక్షలు నిర్వహించడం టీ ఎస్ పి ఎస్ సి నిర్ణయం వలన మానసిక ఒత్తిడికి లోనవుతారని అన్నారు పరీక్షలకు సమయుత్తమయే సమయం కేటాయించాలని డివైఎఫ్ఐ గా రాష్ట్ర ప్రభుత్వం డిమాండ్ చేశారు స్పందించని యెడల టీ ఎస్ పి ఎస్ సి ముట్టడిస్తామని హెచ్చరించారు వినతి పత్రం అందించిన వారిలో డివైఎఫ్ఐ మండల కమిటీ సభ్యులు సుక్క శ్రీకాంత్ పాల్గొన్నారు



## పదవి విరమణ పొందిన జడ్పిటిసి కి ఘన సన్మానం.

జన్నారం జన సముద్రం న్యూస్బీ మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలో మంగళవారం రోజున జన్నారం తాజా మాజీ జడ్పిటిసి ఎర్ర చంద్రశేఖర్ జన్నారం మండల జడ్పిటిసి గా పదవి విరమణ పొందిన సందర్భంగా పట్టణానికి చెందిన జర్నలిస్టులు ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కొత్త వేణుగోపాల్ గుప్తా మాట్లాడుతూ గడిచిన ఐదేళ్లు జెడ్పిటిసి ఎర్ర చంద్రశేఖర్ ప్రజల మధ్య ఉంటూ అనేక ప్రజా సమస్యలను పరిష్కరించారు అనేక అభివృద్ధి కార్యక్రమం చేపట్టి మండల అభివృద్ధిలో భాగస్వాములయ్యారని అన్నారు ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు, నిమిషాకవి రాజేందర్, కొమ రవెల్లి శివరామకృష్ణ, యశోద భాస్కర్, సైన్ల మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.





## మహిళలకు.. పాడి పశువులు, కోళ్ల ఫారాలు. మహిళా శక్తి పథకం కింద మంజూరుకు ప్రభుత్వం నిర్ణయం.

జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 9 జూలైతెలంగాణ రాష్ట్రంలోని స్వయం సహాయక సంఘాలకు మహిళా శక్తి పథకం కింద పాడిపశువులు, దేశవాళీ కోళ్ల పెంపకం, పౌల్ట్రీ ఫారాలు, పాడిపశువుల ఉత్పత్తుల విక్రయ కేంద్రాలు, సంచార చేపల విక్రయ కేంద్రాలను మంజూరు చేయాలని ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఆయా యూనిట్ల నిర్వహణకు బ్యాంకులు, స్త్రీ నిధి, మండల మహిళా సమాఖ్య ద్వారా రుణ సహాయం అందిస్తారు. రాష్ట్ర వ్యాప్తంగా మహిళా సంఘాల్లో అర్హులైన వారిని వీటి కోసం ఎంపిక చేయాలని తాజాగా జిల్లా కలెక్టర్లను ఆదేశించింది. ఒక్కో సభ్యురాలికి ఒకటి లేదా రెండు పాడి పశువులను కొనుగోలు చేసి ఇస్తారు. పశువుల పెంపకానికి, జీవనానికి అనువైన వాతావరణం ఉన్న గ్రామాల్లోని వారికే వీటిని మంజూరు చేస్తారు. సొంత స్థలం ఉండి షెడ్డు వేసుకొని కోళ్ళ ఫారం ఏర్పాటు చేసుకొనేందుకు ముందుకు వచ్చేవారిని ఎంపిక చేస్తారు. పాల విక్రయ కేంద్రాలను మండలానికి ఒకటి చొప్పున మహిళా సంఘాలకు వీటిని మంజూరు చేయనున్నారు. బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, సినిమా థియేటర్లు, రైతు బజార్లు ఉండే ప్రాంతాలలోని సంఘాల సభ్యురాళ్ళకు అవకాశం కల్పిస్తారు.

## ఎల్కతుర్తి మండల తహిల్దార్ కు రైతుల సమస్యలపై మెమోరాండం.



జనసముద్రం న్యూస్, హుస్నాబాద్ జులై9:ఈరోజు హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో బిజెపి కిసాన్ మోర్చా జిల్లా ఉపాఅధ్యక్షులు ఎర్రోల్ల రాజు ఆధ్వర్యంలో బిజెపి రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు ఎల్కతుర్తి మండల రెవెన్యూ తహసిల్దార్ గారికి రైతు సమస్యలపై వినతి పత్రం ఇవ్వడం జరిగింది.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు నెరవేర్చాలని ముఖ్యమంత్రిని కోరుతూ వినతి పత్రం ఇవ్వడం జరిగింది.రెండు లక్షల రుణ మాఫీ చెయ్యాలి,మరియు రైతు భరోసా పేరుతో సాగు చేస్తున్న ప్రతి ఎకరాకు ఖరీఫ్ రబీ కలుపుకొని ఆర్థిక సహాయం కింద ప్రతి ఎకరాకు 15000 వేల రూపాయలు అందించాలి.కౌలు రైతులకు సైతం ఎన్నికల సమయంలో ఈ ప్రభుత్వం చెప్పిన విధంగా సంవత్సరానికి 15000 రూపాయలు అందించాలి.వ్యవసాయ కూలీలకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీని సంవత్సరానికి ?12,000 రూపాయలు వెంటనే అమలు చేయాలి. తెలంగాణ ప్రధానమంత్రి ఫసల్(పంటల)బీమా యోజనను వెంటనే అమలు చేయాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు మండల కమిటీ ఆధ్వర్యంలో మెమోరాండం ఇవ్వడం జరిగింది. తక్షణమే అమలు చేయకపోతే రైతులతో ప్రత్యక్ష కార్యాచరణకు దిగుతామని హెచ్చరిస్తున్నాం, అమలు చేయకపోతే ఓట్ల కోసం దొంగ మాటలు మాట్లాడినారని కాంగ్రెస్ పార్టీని నమ్మే పరిస్థితిలో రైతులు ఉండరని హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా జిల్లా ఉపా అధ్యక్షులు ఎర్రోల్ల రాజు,ఎల్కతుర్తి బిజెపి కిసాన్ మోర్చా మండల ఇంచార్జి గట్టు రాజ మౌళి, బిట్ల లింగయ్య,పల్లెపాటి మధుకర్ ,మశ్కే వెంకటేష్ యాదవ్,దండ దేవేందర్ రెడ్డి, ఆడెపు శ్రీవర్ధన్, పుట్ట కనకయ్య,వెంకటేష్,పెరుగు మధు.తదితరులు పాల్గొన్నారు.

## మహేశ్వరంలో జాతీయ విద్యార్థి దినోత్సవ వేడుకలు



జన సముద్రం న్యూస్ మహేశ్వరం ప్రతినిధి: జాతీయ విద్యార్థి దినోత్సవం ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని మంగళ వారం మహేశ్వరం కేంద్రంలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహానగర కార్యదర్శి బి. శ్రీకాంత్ పాల్గొని మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చాక దేశ యువతలో బానిసత్వాన్ని తొలగించి వారిని జాగృతి పరిచేందుకు 1949 జులై 9న అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ ప్రారంభం అయింది ఈ సంవత్సరానికి 75 వసంతాలు పూర్తి చేసుకోబోతుంది మన సంస్కృతి సాంప్రదాయాలను ముందుకు తీసుకెళుతూ విద్యార్థుల్లో జాతీయ భావాలను పెంచుతూ జాతీయ పుణ్యం నిర్మాణం లక్ష్యంగా ఏబీవీపీ ముందుకు నడుస్తుందిచిట్ట చివరి గ్రామాల నుంచి మహానగరాల వరకు విస్తరిస్తూ విద్యార్థులకు ఏ సమస్య వచ్చినా ఏబీవీపీ ముందుండి పరిష్కరించడంలో ముందుకు సాగుతుంది కళాశాలలో సౌలోతుల గురించి సాంఘిక సంక్షేమ హాస్టల్లో సమస్యలపై యూనివర్సిటీ సమస్యలపై నిరంతరం విద్యార్థి కోసం పని చేస్తూ అనుక్షణం దేశాన్ని విచ్ఛిన్నం చేయాలని యూనివర్సిటీల్లో విద్యార్థుల మధ్య వైరుధ్యాల సృష్టిస్తున్న దేశ వ్యతిరేకులను అడ్డుకుంటూ నిత్యం స్పందిస్తుంది దేశ రాజధాని ఢిల్లీలో ప్రారంభమైన ఏబీవీపీ నేడు కాశ్మీర్ కన్యాకుమారి వరకు విస్తరిస్తూ 50 లక్షల మంది సభ్యులతో ప్రపంచంలో అతిపెద్ద విద్యార్థి సంఘంగా ముందుకు సాగుతుంది 75 ఏండ్ల కాలంలో ఎన్నో ఆటుపోటులను ఎదుర్కొని ఎన్నో సమస్యల పైన స్పందిస్తూ విజయాలు సాధిస్తున్న గొప్ప సంస్థ ఏబీవీపీ సంస్థలో ఎన్నో రకాల విద్యార్థులకు వివిధ ఫ్లాట్ ఫార్మ్ ఏర్పాటు చేసి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థుల్లో ఉన్న కళలను వెలికి తీసే దానికోసం సృజన మనదేశంలో చదువుతున్న విదేశీ విద్యార్థులకు మన సంస్కృతి సాంప్రదాయాలను తెలియజేసే విధంగా డబ్ల్యూఓఎస్ యు వైద్య విద్యార్థుల కోసం మెడివిజన్ గిరిజన విద్యార్థుల కోసం వనవాసి ఈశాన్య రాష్ట్రాల విద్యార్థుల కోసం ఎస్ఈఐఎల్ పర్యావరణాన్ని రక్షించడం కోసం లిస్టూడెంట్ ఫర్ డెవలప్మెంట్ విద్యార్థుల్లో సేవాభావం పెంచేందుకు స్టూడెంట్ ఫర్ సేవ ఐఐటి ఎన్ఐటి విద్యార్థుల కోసం థింక్ ఇండియా విద్యార్థుల్లో ఉన్న కళలను వెలికి తీయడం కోసం రాష్ట్రీయా కళామంచ్ కార్యక్రమాలతో పాటు విద్యార్థుల్లో సామాజిక స్పృహ ఈ దేశం పట్ల విద్యార్థుల్లో దేశభక్తిని రగిలిస్తూ జాతీయ పునర్నిర్మాణం అనే మహా యజ్ఞంలో ఎంతోమంది కార్యకర్తలను గొప్ప స్థానాల్లో నిలబెట్టి నేటి ప్రధాని మొదలుగు ఎంతోమంది ప్రజాప్రతిథులను శాస్త్రవేత్తలను వైద్యులుగా విద్యావేత్తలుగా అందించిన సంస్థ ఏబీవీపీ అని,జాతీయ వాద సిద్ధాంతం కోసం కళాశాలలో ప్రశాంతమైన వాతావరణాన్ని నెలకొల్పడం కోసమై ఎంతోమంది విద్యార్థి పరిషత్ కార్యకర్తలు ప్రాణత్యాగం చేసిన సంఘటనలు ఎన్నో కాకతీయ యూనివర్సిటీ లాంటి క్యాంపస్లో జాతీయ దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఎగరవేస్తున్నటువంటి విసి అడ్డుకొని జాతీయ జెండాను తీసివేసి నల్ల జెండా గ్రహిస్తున్న సమయంలో ఏబీపీ కార్యకర్త అయిన సామా జగన్మోహన్ రెడ్డి ఆ సంఘటనను ఎదిరించి జాతీయ జెండా ఎగరవేశాడు దీంతో కక్ష పెట్టుకున్న నరాంతకం నక్సలైట్లు హత్య చేసిన సంఘటన 100 పూర్తి చేసుకున్న ఉస్మానియా యూనివర్సిటీలో మేరెడ్డి చంద్రారెడ్డి అతికిరాతకంగా హతమార్చారు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నల్గొండలో ఏచూరి శీనన్న కరీంనగర్ లో రామన్న గోపన్న ఎలక సమ్మిరెడ్డి లాంటి వారు తెలంగాణ ప్రాంతంలో 40 మందికి పైగా విద్యార్థి పరిషత్ కార్యకర్తలు జాతీయ వాద సిద్ధాంతం కోసం ముందుకు తీసుకెళ్లడం కోసం తమ ప్రాణాలు పోతాయి అని తెలిసి కూడా భయపడకుండా నమ్మిన సిద్ధాంతం కోసం పనిచేశారని తెలిపారు. నేటితరం వారి స్ఫూర్తితో సంస్థ ఆశయాలను సిద్ధాంతాలను పల్లె పల్లె కేకుదం ప్రజాసేవ చేయుధం అంటూ ముందుకు సాగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో వీరపట్నం జిల్లా కన్వీనర్ సాయి చరణ్ మహేశ్వరం నగర కార్యదర్శి రాఘవేంద్ర మహేశ్వరం నగర సంయుక్త కార్యదర్శి మహేశ్వర నగర్ నాయకులు ,దుర్గ ప్రసాద్ ,సహిద్ ,ధనుష్ ,శ్రీకాంత్ ,ప్రవీణ్ ,ప్రవీణ్ ,అభిలాష్ ,లకాన్ ,ప్రణీత్ ,రోహిత్ ,చరణ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వనపర్తి జిల్లా లోని లష్కర్ ఉద్యోగులను పట్టించుకోని గత ప్రభుత్వం బిఆర్ఎస్ పార్టీ.







జనసముద్రం చిన్నంబావి /జులై 8రాష్ట్ర ఎక్సైజ్ మరియు పర్యటక శాఖ మంత్రి శ్రీ జూపల్లి కృష్ణారావు గారి అధ్వర్యంలో నేడు నీటిపారుదల శాఖ మంత్రి శ్రీ ఉత్తమకుమార్ రెడ్డిని కలిసిన లష్కర్ ఉద్యోగులు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలంగాణ రాష్ట్రం వనపర్తి జిల్లా కు చెందిన (పంట పొలాలకు నీళ్లు వదిలే లష్కర్ ఉద్యోగులను..) కర్నూలు,కడప,మైదుకూరు తదితర ప్రాంతాలలో పనిచేస్తున్న 53 మంది తెలంగాణ లష్కర్ ఉద్యోగులను తెలంగాణలోకి తీసుకొచ్చామని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి పాలాభిషేకాలు....సన్మానాలు....సోషల్ మీడియాలో పబ్లిసిటీ చేసుకొని వారికి 13 నెలల నుంచి జీతాలు ఇవ్వకుండా వారిని రోడ్డున పడేసింద్రూ.కాంగ్రెస్ ప్రభుత్వం తోనే మాకు న్యాయం జరుగుతుందని రాష్ట్ర ఎక్సైజ్ మరియు పర్యాటకశాఖ మంత్రివర్యులు శ్రీ జూపల్లి కృష్ణారావు చోరవతో నేడు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి కార్యాలయంలో నేరుగా కలిసి వారి బాధలను వినతిపత్ర రూపంలో తెలియజేశారు.వారు వెంటనే అక్కడే ఉన్న నీటిపారుదల శాఖప్రిన్సిపల్ సెక్రటరీ రాహుల్ బొజ్జా గారిని జీతాలు ఎందుకు ఆలస్యం అయ్యింది తెలుసుకొని వెంటనే జీతాలు విడుదల చేయాలని ఆదేశించడం జరిగింది.53 మంది లస్కర్ ఉద్యోగులను రెగ్యులర్ చేయ్యడానికి సాధ్యాసాధ్యాలను పరిశీలించి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తప్పకుండా న్యాయం చేస్తుందని దిగులు పడొద్దని త్వరలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి తో మాట్లాడి వెంటనే మీ సమస్యకు పరిష్కారం చూపుతామని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి లష్కర్ ఉద్యోగులకు హామీ ఇవ్వడం జరిగింది.సంతోషం వ్యక్తం చేసిన లష్కర్ ఉద్యోగులు రాష్ట్ర ఎక్సైజ్ మరియు పర్యటక శాఖ మంత్రి శ్రీ జూపల్లి కృష్ణారావు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మరియు చిన్నంబావి కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కొత్త కళ్యాణ్ కుమార్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో చిన్నంబావి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బి.చంద్రశేఖర్ యాదవ్ మండల సీనియర్ నాయకులు మందడి చిదంబర్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు భోగం రమేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు జగదీష్, గంగారి శ్రీను మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి ఆధ్వర్యంలో ఎమ్మార్వో కు వినతి పత్రం అందజేత

యాదాద్రి భువనగిరి జిల్లా జూలై.09,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ భూదాన్ పోచంపల్లి మండల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా రైతులకు రెండు లక్షల రుణమాఫీ,రైతు భరోసా,కౌలు రైతుకు ఆర్థిక సహాయం,రైతు కూలీలకు చేయూత,పంటల బీమా పథకాన్నివెంటనే అమలు చేయాలని ఎమ్మార్వో కి వినతి పత్రం అందజేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు సురికంటి భూపాల్ రెడ్డి,రాష్ట్ర నాయకులు దాసరి మల్లేశంగారు,జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్నం శివకుమార్,రాష్ట్ర కిసాన్ మోర్చా అధికార ప్రతినిధి సురి కంటి రంగారెడ్డి,అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ,మండల రూరల్ అధ్యక్షులు గుండ్ల రాజు యాదవ్,పట్టణ అధ్యక్షులు డబ్బికార్ సాహెస్,జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు మేకల చొక్కా రెడ్డి,జిల్లా కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు బొక్క భగవంతుడు రెడ్డి,ప్రధాన కార్యదర్శులు బైరు వెంకటేష్ గౌడ్,గొలనుకొండ ప్రభాకర్,మండల నాయకులు గుమ్మి దామోదర్ రెడ్డి,కేసారం కృష్ణారెడ్డి,బద్దం వెంకట్ రెడ్డి,బూత్ అధ్యక్షులు పాలకుర్ల నవీన్,వస్పరి రాకేష్,కే చంద్రకాంత్,వి నరేందర్,బి రామకృష్ణారెడ్డి,జి పవన్ రెడ్డి,జి సాయి రెడ్డి,జి ఇంద్రవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## మృతి దేహానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించిన పొన్నం యువసేన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తంగళ్ళపల్లి రమేష్.

ఎల్కతుర్తి జూలై 9 జన సముద్రం న్యూస్హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో మరణించినటువంటి తంగళ్ళపల్లి రవి వారి కుమారుడైన తంగళ్ళపల్లి రంజిత్ మృతి దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపిన పొన్నం యువసేన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తంగళ్ళపల్లి రమేష్.ఈ సందర్భంగా తంగళ్ళపల్లి రమేష్ మాట్లాడుతూ రంజిత్ కుటుంబానికి ఎల్లవేళలా పొన్నం యువసేన అండగా ఉంటుందని తంగళ్ళపల్లి రమేష్ భరోసా ఇచ్చారు .ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి మండల కాంగ్రెస్ పార్టీ మాజీ యూత్ అధ్యక్షులు అంబాల స్వామి మండల సోషల్ మీడియా అధ్యక్షులు చిలుముల వినోద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అర్జున్ ఎల్కతుర్తి గ్రామ శాఖ రజక సంఘం అధ్యక్షులు తంగళ్ళపల్లి రాజకుమార్ అంచనగిరి సల్మాన్ అంచనగిరి రవి స్వామి అంచనగిరి అశోక్ తంగళ్ళపల్లి సురేష్ తంగళ్ళపల్లి నాగరాజు పాల్గొన్నారు.



# జన్నారం ఎంపీపీ కి ఘన సన్మానం.

జన్నారం జన సముద్రం న్యూస్‌బీ మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలో మంగళవారం రోజున జన్నారం తాజా మాజీ ఎంపీపీ మాదాడి సరోజన రవీందర్రావు ను పదవి విరమణ పొందిన సందర్భంగా పట్టణానికి చెందిన జర్నలిస్టులు ఘనంగా సన్మానించారు కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కొత్త వేణుగోపాల్ గుప్తా , ప్రధాన కార్యదర్శి నిమిషాకవి రాజేందర్, కోశాధికారి కొమరవెల్లి శివరామకృష్ణ, సభ్యులు యశోద భాస్కర్, సైన్ల మల్లేష్, పాల్గొన్నారు.



# ఘనంగ జాతీయ విద్యార్థి దినోత్సవ వేడుకలు నిర్వహించిన ఎబివిపి నాయకులు

జనసముద్రం ప్రతినిధి పి శ్రీనివాస్ .

అమనగల్లు ఎబివిపి శాఖ ఆధ్వర్యంలో ఎబివిపి 76వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అమనగల్లు పట్టణంలోని వివేకానంద విగ్రహం దగ్గర ఎబివిపి నాయకులు ప్రభుత్వ జూనియర్ కళాశాల. విద్యార్తులతో.కలిసి నగర కార్యదర్శి పురుగుల శివ. ఎబివిపి జెండాను ఆవిష్కరించారు.. ఈ సందర్భంగా..ఎబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోరటి భరత్ మాట్లాడుతు.76 సంత్సరాలలో ఎబివిపి ప్రపంచంలో నే అతిపెద్ద విద్యార్థి సంఘాగా ఎదిగి అనేక సమస్యలకు పరిష్కారానికి కారణమైంది సమాజ సేవలో కూడా పాత్ర పోషిస్తుంది అన్నారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర నాయకులు లండం మల్లేష్, ఎబివిపి. నాయకులు సురేష్, నరేశ్, అంజి, మల్లేష్,సుమన్, శివా చారీ, సాయి, శివ, అజయ్ పూర్వ నాయకులు... ఎర్రవోలు మహేష్, వరికుప్పల శ్రీను, హిందూ శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు..



# మున్సిపల్ సమావేశం నిర్వహించాలని వినతి పత్రం

యాదాద్రి భువనగిరి జిల్లా జూలై.09,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ భువనగిరి బిఆర్ఎస్ పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు,నాయకులు మున్సిపల్ సమావేశాన్ని నిర్వహించాలని మున్సిపల్ కార్యాలయంలో కమీషనర్ కు వినతి పత్రాన్ని అందజేశారు.కమిషనర్ ను కలిసి 4 నేలల కాలం నుండి మున్సిపల్ సమావేశం నిర్వించడం జరగలేదు.ఎన్నికల కోడ్ ఎత్తివేసి కూడా నెల రోజులు అయింది.కావున వెంటనే సమావేశం ఏర్పాటు చేయాలని,అదేవిధంగా కౌన్సిల్ సమావేశ ఎజెండాలో అన్ని వార్డులకు సంభందించి సమాన ప్రాధాన్యతనిస్తూ ప్రతి వార్డుకు పార్టీలకు అతీతంగా నిధులు కేటాయించి భువనగిరి పట్టణ అభివృద్ధికి సహకరించాలని మేము మా పార్టీ తరఫున కోరుతున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్,పట్టణ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి,కౌన్సిలర్స్ ఖాజా అజీముద్దీన్,దిడ్డి కాడి భగత్,పంగరెక్క స్వామి,కోఆప్షన్ సభ్యులు అప్జల్,నాయకులు చేన్న మహేష్,కుశంగల రాజు,తుమ్మల పాండు పాల్గొనడం జరిగింది.





# సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా చర్యలు డాక్టర్ శ్రీశైలం

జనసముద్రం ప్రతినిధి మునగాల జులై 9గ్రామాలలో సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతో పాటు ఇంటి పరిసరాలను శుభ్రపరచుకోవాలని రేపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ శ్రీశైలం అన్నారు. మంగళవారం వైద్య సిబ్బందితో మండల పరిధిలోని తాడువాయి గ్రామంలో ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని చేపట్టారు. దగ్గు జలుబు సోకిన ఉన్న వారిని గుర్తించి టాబ్లెట్లు పంపిణీ చేశారు. ఇంటి ఆవరణలో నిల్వ ఉన్న వర్షపు నీళ్లను ఆరు బయటికి వెళ్లే విధంగా కాలువలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తాడువాయి పల్లె దవాఖాన డాక్టర్ వైష్ణవి. పి హెచ్ ఎన్ శారద. ఏఎన్ఎం సుచరిత. ఆశా వర్కర్లు కలమ్మ షఫీ రునిషా హుసేనమ్మ తదితరులు పాల్గొన్నారు

# బడి... భయపెడుతుంది..పాఠశాల మరమత్తులు జరిపించండి...చిన్న



చౌడాపూర్ మండల ప్రతినిధి జులై 09/జనసముద్రం న్యూస్ :ప్రభుత్వం పాఠశాలల భవనాలతో పాటు విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తోంది. ప్రతీ యేటా విద్యా సంవత్సరం ఆరంభంలో ఆయా పాఠశాలల భవనాల మరమ్మతులకు,ఇతరత్రా పనుల నిమిత్తం నిధులను విడుదల చేస్తోంది.కానీ విద్యాశాఖ అధికారుల అలసత్వం కారణంగా ప్రభుత్వ ఆశయానికి గండిపడుతోంది.శిథిలావస్థలో ప్రాథమిక పాఠశాల బంగ్రంపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాల శిథిలావస్థకు చేరుకుంది. పాఠశాల పైకప్పు పెచ్చులూడు తోంది. వర్షాకాలంలో వర్షపు నీరు స్లాబ్,గోడల నుంచి రావడంతో భవన నిర్మాణం దెబ్బతిం టోంది. అక్కడక్కడ సజ్జలు కూడా పెచ్చులూడుతూ దర్శనమిస్తున్నాయి. చలికాలం,ఎండాకాలం పరిస్థితులు కాస్త మెరుగ్గా ఉన్నా,వర్షాకాలంలో మాత్రం విద్యార్థులు ఇబ్బందులు పడక తప్పడంలేదు.పాఠశాలకు ప్రహరీ లేదు పాఠశాలకు ప్రహరీ నిర్మాణం లేదు.వెనక భాగాన పిచ్చి మొక్కలు ఏపుగా పెరగడంతో గత వర్షాకాలంలో పాఠశాల ఆవరణలో పాములు సం చరించాయని గ్రామస్తులు,ఉపాధ్యాయులు పేర్కొంటున్నారు.పాముల సంచారంతో విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు భయభ్రాంతులకు గురవుతున్నారు .బడి... భయపెడుతుంది...పాఠశాలలో వర్షం వస్తే నిలిచిపోతున్న బోధన.. చౌడాపూర్ మండలం బంగ్రంపల్లి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో దయనీయ పరిస్థితిదీ. వర్షాకాలం కావడంతో సర్కారు బడి భవనాలు శిథిలావస్థకు చేరి భయపెడుతున్నాయి. పాఠశాల భవనాలు ఎప్పుడు కులుతాయోనాన్న ఆందోళన నెలకొంది. బిక్కుబిక్కుమంటు ఉపాధ్యాయులు,విద్యార్థులు గడుపు తున్నారు.పట్టించునే నాధుడే లేరు.పాఠశాల శిథిలావస్థకు చేరుకున్నప్పటికీ విద్యా శాఖాధి కారులు మాత్రం పట్టించుకోవడం లేదనే ఆరోపణలున్నాయి. విద్యా సంవత్సరం పూర్తి కావస్తున్నా పాఠశాల మరమ్మతులకు నోచుకోకుండా పోయింది. ఇప్పటికైనా అధికారులు విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ప్రాథమిక పాఠశాల భవనానికి మరమ్మతులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని గ్రామ యూవకులు చిన్న అధికారులను కోరుతున్నారు.

# ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో ఎమ్మెల్యే డాక్టర్.మురళీ నాయక్ మీడియా సమావేశం

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జులై 9మహబూబాబాద్ అసెంబ్లీ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి... ప్రగతి పథంలో నడిపిస్తామని ఎమ్మెల్యే డాక్టర్.మురళీ నాయక్ అన్నారు.1964 లో అప్పటి ఎమ్మెల్యే తీగల.కృష్ణారెడ్డి అప్పటి మహబూబాబాద్ జనాభా 5 5000 కు సరిపడ పైప్ లైన్ సిస్టమ్ ను ఏర్పాటు చేయించారని. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఎవరూ మహబూబాబాద్ పట్టణ మంచి నీటి సమస్యను పరిష్కరించలేకపోయారని , తెరాస ప్రభుత్వం అట్టహాసంగా చేపట్టిన మిషన్ భగీరథ మొత్తం విఫలమైందని , డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించలేదని , అభివృద్ధి నిలిచిపోయిందని విమర్శించారు. మహబూబాబాద్ పట్టణంలో ఒకటి , రెండు బజార్లకు పైప్ లైన్ లు వేశారని , కనెక్షన్లు మరిచిపోయారని, ఓవర్ హెడ్ ట్యాంకులకు నీటిని పంపించలేకపోయారని అన్నారు. మహబూబాబాద్ మున్సిపాలిటీ లో మంచినీటి సమస్యను ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి దృష్టికి తీసుకపోగా ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టి కి తీసుకపోయి నిన్న 20 కోట్ల రూపాయలు మంజూరు చేశారని, ఈ నిధుల తో పట్టణం లోని ప్రతి కాలనీకి మంచి నీరు అందించే విధంగా డి.పి.ఆర్ ను తయారుచేపించి మంచి నీటిని సమస్యను తీరు స్తామన్నారు. ఈ నిధులను మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి , వేం నరేందర్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.వేములవాడ , భద్రాచలం లకుకేసముద్రం మండల కేంద్రం నుంచి వెళ్లే విధంగా ఇటీవలే 2 బస్ సర్వీసులకు వేం నరేందర్ రెడ్డి ప్రారంభోత్సవం చేశారని, 20 కోట్ల తో కేసముధ్రం మండల కేంద్రం లోని మోహన్ థియేటర్ నుండి దర్గా వరకు 4 లైన్ల రహదారి , సెంట్రల్ డివైడర్ , సెంట్రల్ లైటింగ్ సిస్టం , డ్రైనేజీని నిర్మాణం చేసేందుకు నిధులు మంజూరయ్యాయని, ప్రభుత్వ జూనియర్ కళాశాలను అప్ గ్రేడ్ చేశామని , డిగ్రీ కళాశాల ఏర్పాటుకు జీవో మంజూరు వచ్చిందని , గూడూరు నుంచి జగన్ నాయకులగూడెం , దామరవంచ , గోవిందాపూర్ ల మీదుగా అర్పణపల్లి వరకు నూతన రోడ్డును మంజూరు చేశామని అన్నారు.15 కోట్ల రూపాయల వ్యయంతో నెల్లికుదురు మండల కేంద్రంలో 4 లైన్ రోడ్డు , సెంట్రల్ డివైడింగ్ , సెంట్రల్ లైటింగ్ సిస్టం , డ్రైనేజీ నిర్మాణానికి ప్రతిపాదనలు పంపామని త్వరలోనే మంజూరు అవుతాయని తెలిపారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రం లో 20 ఎకరాల్లో ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూషన్ ఏర్పాటుకు స్థలం



కేటాయించాలని కలెక్టర్ గారిని కోరామని , ఒక సంవత్సరం లోపు 5 వ తరగతి నుంచి డిగ్రీ వరకు విద్యార్థులంతా ఒకే దగ్గర చదువుకునే విధంగా ఎడ్యుకేషన్ హబ్ ను ఏర్పాటు చేస్తామని తెలిపారు. రైతులంతా పండుగ చేసుకునే విధంగా ఆగస్టు 12 వ తారీకు లోపు 2 లక్షల రైతు రుణమాఫీని ఏకకాలంలో చేస్తామన్నారు. అప్పటి మాజీ మున్సిపల్ చైర్మన్ ఉమా గారి పాలనా కాలంలో ఓ.ఆర్.ఆర్ నిర్మాణానికి ప్రతిపాదనలు పంపిస్తే బుట్ట దాఖలు చేశారని , గౌరెల్లి....భద్రాచలం జాతీయ రహదారి నిర్మాణంతో మహబూబాబాద్ పట్టణంలో శనిగపురం , మల్యాల రోడ్డు నుంచి అనంతారం వరకు అవుతుందని అవతలి వైపు ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణానికి కృషి చేస్తామని తెలిపారు. మహబూబాబాద్ నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇల్లు మంజూరయ్యాయని ప్రతి గ్రామంలో కమిటీలు వేసి కమిటీల ద్వారా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయిస్తామని , దసరా నుంచి వీటి నిర్మాణం ప్రారంభమవుతుందన్నారు.ఈ మీడియా ఈ సమావేశంలో, మహబూబాబాద్ మండల అధ్యక్షులు మిట్టకంటి రాంరెడ్డి, కేసముద్రం మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, గూడూరు మండల అధ్యక్షులు చిట్టే వెంకన్న, నెల్లికుదురు మండల అధ్యక్షుడు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్, రాష్ట్ర అధికార ప్రతినిధి చుక్కల ఉదయ్ చందర్, జిల్లా మైనార్టీ అధ్యక్షులు ఖలీల్, డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ , పీసీసీ మాజీ సభ్యులు దాస్రు నాయక్, 14వ వార్డు కౌన్సిలర్ పోతరాజు రాజు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎడ్ల రమేష్



# ఆర్థిక సాయం అందజేసిన అంబటి తరుణ్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా జులై.09, భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం అన్నంపట్ల గ్రామంలో బిజెపి బూత్ అధ్యక్షులు మర్రి మహేష్ తండ్రి మర్రి రాములు మరణించారు.ఈ విషయం తెలుసుకున్న బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబటి తరుణ్ రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు.వారితోపాటు బిజెపి సీనియర్ నాయకులు పొట్ట నవీన్ కుమార్ మరియు శ్రీధర్,బీజేవైఎం మండల అధ్యక్షుడు కసగొని వంశీ గౌడ్,బీజేవైఎం మండల ఉపాధ్యక్షులు కోతి ప్రదీప్ గౌడ్,పంజాల వంశీ గౌడ్ గ్రామస్థాయి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మధ్యాహ్న భోజన కార్మికుల వేతనాలు వెంటనే చెల్లించాలి: సిఐటియు

జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర జులై 09, మధ్యాహ్న భోజన కార్మికుల వేతనాలను, బిల్లులను వెంటనే చెల్లించాలని మంగళవారం మధిర ఎంపీడీవో కార్యాలయం ముందు సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు శీలం నరసింహారావు మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులకు గత నాలుగు నెలల నుండి వేతనాలు చెల్లించటం లేదని, అదేవిధంగా పెంచిన 3000 జీతం ఇవ్వటం లేదని,ఉద్యోగ భద్రత కల్పించాలని,పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని, వంట సామాగ్రి ఇవ్వాలని,కనీస సౌకర్యాలు ఏర్పరచడం లేదని వీటిని అన్నిటిని వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండవ ఫణీంద్ర కుమారి,పడకంటి మురళి,రామ నరసయ్య,మంద సైదులు, మద్దాల ప్రభాకర్,తేలప్రోలు రాధాకృష్ణ,మధు,విల్సన్, మధ్యాహ్న భోజన కార్మికులు రమాదేవి,ధనలక్ష్మి, తిరుపతమ్మ, కనకదుర్గ ,రంజాన్ బి,అర్లమ్మ,దుర్గా,కృష్ణకుమారి, రాజ్యం, పూర్ణిమ, చెన్నమ్మ, జానకి, తదితరులు, పాల్గొన్నారు...



# ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం కేటాయించాలని వినతిపత్ర

మల్కాజ్గిరి జనసముద్రం న్యూస్ జూలై 09:మల్కాజిగిరి నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండేందు మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి క్యాంప్ కార్యాలయాన్ని కేటాయించాలని జిహెచ్ఎంసి ఉప కమిషనర్ రాజు కి వినతిపత్రం సమర్పించిన బి. ఆర్. ఎస్ నేతలుఈ కార్యక్రమంలోమేకల రాము యాదవ్ఉపేందర్ రెడ్డిశ్రీరామ్ ఉపేందర్ మల్లేష్ యాదవ్బాచిజిమహేష్ గౌడ్ సతీష్ తదితరులున్నారు



# దోమల నియంత్రణకు మున్సిపల్ అధికారులు ప్రత్యేక చర్యలు

యాదాద్రి భువనగిరి జిల్లా జూలై.09,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ భువనగిరి మున్సిపల్ 8 వ వార్డ్ రామ్ నగర్,సీత నగర్,జాంఖాన్నగూడెం,నందగుట్ట పరిదిలో దోమల నియంత్రణకు మున్సిపల్ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు.భువనగిరి పరిధిలో ఎలక్ట్రిక్ స్ప్రే మిషన్ల ద్వారా అధికారుల పర్యవేక్షణలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు వివరాలు సేకరిస్తూ అన్ని గృహలకు డోర్ టూ డోర్ దోమలు మందులు పిచికారి కొనసాగిస్తున్నారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ పంగ రెక్క స్వామి ఇంటి లోపల గోడలపై పిచికారీ చేసే దోమల మందు సింజెంట వారి ఐకాన్ (Syngenta - ICON) క్రిమి సంహారక మందు వల్ల ఆరోగ్య పరంగా ఎలాంటి ఇబ్బందులు కలగవని,ఈ మందు ద్వారా ఇంట్లోకి దోమలు రాకుండా నివారించ వచ్చని,మందు పిచికారి చేసిన ప్రదేశాలలో నీటితో కడగటం వంటివి చేయడం ద్వారా మందు ప్రభావం తగ్గుతుందని తెలిపారు.వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత దోమల నివారణకు దోహదపడుతుందని అన్నారు.ప్రజలు గృహాలలో ఉన్న నీటి నిల్వలను అంటే పూల కుండీలు నీటి పాత్రలు,చెట్ల ఆకులు,కిటికీల సన్‌షేడ్‌లు,టైర్లు,ఇతర డంప్ చేయబడిన కంటైనర్లు %ఢ%మెటీరియల్స్,స్తబ్దుగా ఉన్న డ్రైన్ పాయింట్లు,కూలర్లులలో నిల్వ ఉన్న నీళ్లు తీసివేయడంతో పాటు నిత్యం శుభ్రంగా ఉంచాలని ప్రజలకు విజ్ఞప్తి చేసారు.ఈ కార్యక్రమం లో సానిటరీ ఇన్స్పెక్టర్ రజిత,జవాన్ వార్డ్ ప్రజలు పాల్గొన్నారు.



## తెలంగాణ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ను మర్యాదపూర్వకంగా కలిసిన జవ్వాజి బృందం.

జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర జులై 09, తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా గౌరవనీయులు పటేల్ రమేష్ రెడ్డి గారు బాధ్యతలు చేపట్టిన సందర్భంగా హైదరాబాదులో వారి కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు జవ్వాజి ఆనందరావు మరియు వైరా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దీవ్వెల కృష్ణయ్య, మండల నాయకులు ఆవుల గురుబ్రహ్మం మధిర నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ నాయకులు దోర్నాల వెంకట రవి మండల నాయకులు గంగినేని శ్యాంప్రసాద్ గారు తదితరులు వారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## బ్రాహ్మణసంక్షేమ పరిషత్ కు పాలకమండలిని వెంటనే నియమించండి.

### గౌరవ ముఖ్యమంత్రి గారికి గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం విజ్ఞప్తి.



జనసముద్రం జులై 9 బ్యూరో ppp చీప్ ఉమ్మడి ఖమ్మం జిల్లా.

బ్రాహ్మణ సమాజంలో ఆర్థికంగా వెలుకపడిన వర్గాలు అనేకం ఉన్నాయి. ముఖ్యంగా పురోహితులు, ఆదాయం అంతంత మాత్రంగా ఉన్న దేవాలయాల అర్చకులు, రెక్కాడితే గాని డొక్కలు నిండని బ్రాహ్మణ వంటవారు, తక్కువ జీతాలతో ప్రైవేట్ పాఠ శాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, కాన్వెంక్ ఫ్లీజులు చెల్లిం చలేని విద్యార్థులు,ఇతర పనులు చేస్తున్నవారు, ఆర్థికంగా పలు ఇబ్బం దులకు గురవుతున్నారు.సహజంగా బ్రాహ్మణ శ్రేయోభిలాషి అయిన ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ కు నూతన కార్యవర్గాన్ని వెంటనే నియామకం జరపాలని గాయత్రీ బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామా వజ్జల .రవికుమార్ శర్మ రాష్ట్ర కార్యదర్శి రామాచార్యులు ముఖ్యమంత్రి గారికి విజ్ఞప్తి చేశారు. బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ కు నియమించే నూతన కార్యవర్గంలో అన్ని జిల్లాల నుండి బ్రాహ్మణ సమాజానికి అన్ని వర్గాలకుఉపయోగపడే ప్రతినిధులను మాత్రమే నియమించాలని వారు విజ్ఞప్తి చేశారు.



## బీబీనగర్ పట్టణ కేంద్రంలో ఇందిరమ్మ కాలనీలో మౌలిక వసతులు కల్పించాలి

### -సిపిఎం మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్

యాదాద్రి భువనగిరి జిల్లా జూలై. 09,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ బీబీనగర్ పట్టణ కేంద్రంలో ఇందిరమ్మ కాలనీలో పేరుకుపోయిన ప్రజా సమస్యలపై సిపిఎం ప్రజా పోరు కార్యక్రమంలో భాగంగా మండల కమిటీ ఆధ్వర్యంలో పరిశీలించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ బీబీనగర్ పట్టణ కేంద్రం ఇందిరమ్మ కాలనీలో గత 20 సంవత్సరాలు కాలం నుండి పట్టణవాసులు నిరుపేద కుటుంబాలు ఉంటున్నారు.కాలనీలో సరైన వీధిలైట్లు లేక డ్రైనేజీ సిసి రోడ్లు పరిస్థితి అధ్వాన్నంగా ఉన్నది.రోజువారిగా పిల్లలు నడుచుకుంటూ వెళ్లాలంటే ఈ వర్షాకాలం సందర్భంగా దోమలు తేళ్లు పాములు ఉన్నటువంటి పరిస్థితి ఉన్నది కానీ ఈ కాలనీలో ఉన్నటువంటి పేదలను ప్రభుత్వం అధికారులు దృష్టిలో పెట్టుకొని అదేవిధంగా బీబీనగర్ రెండు కిలోమీటర్ల దూరం ఉన్నటువంటి రేషన్ బియ్యం తీసుకోవడానికి మేము ఇబ్బంది పడుతున్నాం తక్షణం మాకు పిల్లలకి అంగన్వాడి సెంటర్ రేషన్ డీలర్ సెంటరు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మాజీ మండల కార్యదర్శి బండారు శ్రీరాములు,కాలనీవాసులు ఇరగదిండ్ల ఎల్లమ్మ,సూర కొమురయ్య,ఇరుదిండ్ల ఎల్లమ్మ,దున్నపోతుల ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలి

### - సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు శ్రీనివాస్

చొప్పదండి(జనసముద్రం న్యూస్):

ప్రజా సమస్యలను పరిష్కరించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు యు శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలను పరిష్కరించాలని, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతూ, చొప్పదండి మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ జక్కని నరేందర్ కు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మండల సిఐటియు నాయకులతో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలకు మహాలక్ష్మి పథకంలో 2500 ఇవ్వాలని, నిరుద్యోగ భృతి 3116 రూపాయలు, ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ ను విడుదల చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం అందించే పథకాలకు అర్హులైన ప్రతి ఒక్కరికి అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ నాయకులు ,ఎం. కనకయ్య, జి.కుమార్ హమాలీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# అడవి బిడ్డల పండగ సీత్ల నేడే గొడ్లు దాటుడువేడుకలు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జూలై 9 మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం సింగారం గ్రామం లో బంజారాలో పవిత్రంగా నిర్వహించే మొదటి పండగ సీత్ల పండగ బంజారాలో సాంప్రదాయ ప్రకారం నిర్వహించే ఆషాడ మాసం తొలకరి విత్తనాలు వేసిన తర్వాత సీత్ల పండగ ఘనంగా నిర్వహిస్తారు వానకాలం సీజనల్ వ్యాధుల బారిన పడకుండా సీత్ల పండగ బంజారాల విశ్వాసం పశు సంపద వృద్ధి చెందాలని వర్షాలు బాగా కురవాలని పంటలు బాగా పండాలని అటవీ సంపద తరగ కూడదని సీత్లమాతకు మొక్కులు చెల్లిస్తారు తండాలో జీవనం సాగిస్తున్న వారిలో ఒక పెద్దమనిషిత చర్చించి ఆషాడంలో ఒక మంగళవారం ఎంచుకొని సీత్ల పండుగ నిర్వహిస్తారు ఈ పండగ ఏటా మంగళవారం రోజు మాత్రమే నిర్వహిస్తారు ఊరు పొలిమేరలో ప్రతిష్టించే సీత్ల మాతను బంజారా లు భక్తిశ్రద్ధలతో దర్శించుకుని సాంప్రదాయంగా పూజలు చేస్తూ ఆటలు పాడుతూ నృత్యాలు చేస్తారు మేకలను భలించి వాటి పేగు పైనుంచి పశువులను దాటిస్తారు దీనిని దాటడం అని పిలుస్తారు పండగ రోజు ఊరికి దూరంగా ఏర్పాటు చేసిన రాళ్లను పూలతో అలంకరించి తమ ఇళ్లల్లో ముందు రోజు నానబెట్టిన జొన్నలు నైవేద్యం పెడతారు బెల్లం గంగా



జలంతో పూజలు చేస్తారు ఉల్లిపాయ ఎండుమిర్చి కానుకలు సమర్పిస్తారు ఈ కార్యక్రమంలో జి మోహన్ జి కృష్ణ బి బాబు బి మహేష్ జి రవి జి రజిత తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ వేమన... సిద్ధప్ప వరకవి

### ఘనంగా 121 వ, జయంతి వేడుకలు



జన సముద్రం న్యూస్, కోహెడ జూలై9: (కోహెడ ప్రసాదరావు) తెలంగాణ వేమన సిద్దప్ప వరకవి 121వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సిద్దిపేట జిల్లా కోహెడ మండలం గుండారెడ్డి పల్లెలో ఆయన స్వస్థలం కావడంతో కుటుంబ సభ్యులు ఘనంగా నివాళు లర్పించారు. సిద్ధప్ప వరకవి తనయుడు మాణిక్య లింగం ఆధ్వర్యంలో సిద్ధప్ప సమాధి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆయన రచించిన“వినుడి మాయప్ప సిద్దప్ప విహితుడప్ప- కనుడి కరమొప్ప కవికుప్ప కనకమప్ప”.. అనే మకుటంతో సామాజిక అంశాలు ఇతివృత్తంగా అనేక పద్యాలను నెమరు వేసుకున్నారు. అలాగే కోహెడ మండల కేంద్రంలో బీసీ సామాజిక వర్గ నాయకుడు పిడిశెట్టి రాజు ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సిద్దప్ప వరకవి రాజయోగి నాటి కరీంనగర్ నేటి సిద్దిపేట జిల్లా కోహెడ మండలం గుండారెడ్డిపల్లి గ్రామానికి చెందిన శాలివాహన కుల దంపతులు లక్ష్మి పెదరాజయ్య కుమారుడు. 1903 వ, సంవత్సరం జూలై 9వ, తేదీన జన్మించిన సిద్దప్ప ఆ కాలంలో 7వ, తరగతి వరకు చదివారు. చిన్న తనం నుండే సాహిత్యం పట్ల అభిమానం కల్గిన వీరు సరస్వతీ కటాక్షంతో 40 వరకు గ్రంథాలను రచించారు. తెలుగు సాహిత్య చరిత్రలో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు. పండిత పామర జనులు సైతం అలవోకగా పాడుకునే విధంగా రచనలు చేసిన సిద్దప్ప పద్యాల్ని నేటికి ప్రతి భజన మండపాళ్లలో పాడుతుంటారు. తెలంగాణ తొలి సమాజ కవి'గా, 'తెలంగాణ వేమన'గా వెలుగొంది 'గోల్కొండ కవి'గా “గోల్కొండ కవుల సంచిక”లో ఒకరిగా వెలుగొందుతు న్నారు.తెలుగు సాహిత్య చరిత్రలో శాలివాహన కులం నుండి మొల్ల తర్వాత సిద్దప్ప అంతటి ప్రాచుర్యం పొందారు. సాహిత్యంతో పాటు జ్యోతిషం, వాస్తు, ఆయుర్వేదం, యోగ విద్యల్లో ప్రావీణ్యం సాధించి తెలుగు రాష్ట్రాలతో పాటు మహారాష్ట్ర, కర్ణాటకలో భక్తులను, అభిమానులను చూరగొన్నారు. సిద్దప్ప జీవితం, సాహి





త్యంపై పలు సదస్సులు జరిగాయి. విశ్వవిద్యాలయాల్లో పరిశోధనలు జరుగుతున్నాయి. తెలంగాణ పాఠ్యాంశాల్లో తొమ్మిదవ తరగతి తెలుగు వాచకంలో తన పద్యాల్ని కూడా పరిచయం చేశారు. వీరి రచనల్లో “సిద్దప్ప వరకవి జ్ఞాన బోధిని” నాలుగు భాగాలు విస్తృత ప్రజాధరణ పొందింది. తన రచనల ద్వారా సమాజ మూఢత్వాన్ని ముక్కుసూటిగా ఖండించిన సిద్దప్ప 1984 వ సంవత్సరం మార్చి 23న తనువు చాలించారు.ఆయన జ్ఞాపకార్థం ప్రతియేటా కార్తీక పౌర్ణమి రోజున వేలాది భక్తుల మధ్య ఆయన కుటుంబ సభ్యులు గుండారెడ్డిపల్లిలోని ఆశ్రమంలో గల సమాధి విగ్రహం వద్ద గురుపూజోత్సవం నిర్వహించడం ఆనవాయితిగా వస్తుంది.తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తరవాత సిద్దిపేట జిల్లా కోహెడ మండలం గుండారెడ్డిపల్లికి చెందిన గోల్కొండ కవి సిద్దప్ప వరకవిని గుర్తించడం శు భపరిణామం. ఇంటర్ ద్వితీయంలో, తొమ్మిదో తరగతి తెలుగులో..సిద్ధప్ప వరకవి రాసిన పద్యాలను “జ్ఞానబోధ” పేరుతో ఇంటర్ ద్వితీయ సంవత్సరం తెలుగులో పాఠ్యాంశంగా ప్రచురించారు. తెలంగాణ ప్రభుత్వం ముద్రించిన తెలుగువాచకం తొమ్మిదో తరగతిలో సిద్దప్ప వరకవి రాసిన పద్యాలను ప్రచురించి తగిన ప్రాధాన్యం ఇచ్చారు. ఆయన రాసిన బాగా ప్రాచుర్యంలోనికి వచ్చిన సిద్దప్ప వరకవి నాలుగు భాగాలలోని రెండు పద్యాలను ప్రచురించారు. సిద్ధప్ప వరకవి జయంతి ఉత్సవాలలో కుటుంబ సభ్యులు ఆయన అభిమానులు శిష్యులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి మరింత సేవలు అందించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ ఆదేశించారు.

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ 09:ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి మరింత సేవలు అందించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ ఆదేశించారు.మంగళవారం రోజున జవహర్ నగర్ లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. ఆయుష్ విభాగం, ఎమర్జెన్సీ అండ్ డ్రెస్సింగ్, ఇమ్యూ నైజేషన్ ,ఫార్మసీ, ఆపరేషన్ థియేటర్, ఇన్ పేషెంట్ రూమ్ లను కలియతిరిగారు. ఇన్ పేషెంట్ రూమ్ ను పరిశీలించి రిజిస్టర్లను తనిఖీ చేశారు, వైద్య అధికారులు కలెక్టర్ కు వివరించారు. వైద్యాధికారులు అందుబాటులో ఉండి ప్రజలకు మరింత వైద్య సేవలు అందించాలన్నారు. ఎంతమంది షుగర్, బిపి ఇతర వ్యాధులతో ఆరోగ్య కేంద్రానికి వస్తున్నారని డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. ఎంతమందికి షుగర్ బిపి టాబ్లెట్స్ ఇస్తున్నారని, స్టాక్ ఎంత మేరకు అందుబాటులో ఉందని ఆరా తీశారు. అయిపోయిన వెంటనే మందులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఏఎన్ఎంలు ఆరోగ్య కేంద్రంలో ఉచితంగా బీపీ షుగర్ టాబ్లెట్లు ఇవ్వడం జరుగుతుందని ప్రజలకు తెలియపరిచేలా అవగాహన కల్పించాలన్నారు. ల్యాబ్ లో ఉన్న పరికరాలను వాటి పనితీరును వైద్య సిబ్బంది వివరించారు. ఆరోగ్య కేంద్రంలో కుటుంబ నియంత్ర ఆపరేషన్లు జరుగుతున్నాయా లేదా అని కలెక్టర్ ఆరా తీయడం జరిగింది. అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉన్నందున కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు జరిపించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు తెలిపారు. వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరారు. పీహెచ్ సీలోనార్మల్ డెలివరీ పెంచాలని అన్నారు. బ్లడ్ టెస్ట్, షుగర్ టెస్ట్ లే కాకుండా మరికొన్ని టెస్ట్ లను చేయడానికి ల్యాబ్ లను ఏర్పాటు చేయాలని డిఎం అండ్ హెచ్వో ను కోరారు . మధ్యాహ్నం రెండు గంటల తర్వాత ఏహెచ్ మల్కాజ్గిరిలో అత్యవసర డెలివరీలు నిర్వహించాలని కలెక్టర్ వైద్యాధికారులను కోరారుఅనంతరం జవహర్ నగర్ లో ఉన్న ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తనిఖీ చేశారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా చేపడుతున్న నిర్మాణం



పనులను అడిగి తెలుసుకున్నారు.10వ తరగతి చదువుకునే విద్యార్థిని విద్యార్థులతో కలెక్టర్ ముచ్చటించారు. టెస్ట్ బుక్స్, నోట్ బుక్స్ ఇవ్వడం జరిగిందా అని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులను ఏఏ ఆటలంటే ఇష్టమని అడిగారు, విద్యార్థులు క్రికెట్ కబడ్డీ వాలీబాల్ అంటే ఇష్టమని కలెక్టర్కు తెలియజేశారు. విద్యార్థినీ విద్యార్థులకు మంచి చదువులు చదువుకొని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకొని రావాలని పిల్లలకు హితబోధ చేశారు. డిజిటల్ బోర్డు ద్వారా విద్యా బోధన జరుగుతుందని ఉపాధ్యాయులు కలెక్టర్ కు వివరించారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థిని విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యా బోధనలు అందించాలని ఉపాధ్యాయులను కోరారు. పాఠశాలల్లో డైనింగ్ హాల్ , త్రాగునీరు, వాష్ ఏరియా, లాంటి మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు.అనంతరం కలెక్టర్ జవహర్ నగర్ లోనీ ప్రభుత్వ భూములను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ శాంతి కోటేష్ గౌడ్, జిల్లా వైద్యాధికారి రఘునాథ స్వామి, జిల్లా విద్యాశాఖ అధికారి విజయకుమారి, డి డబ్ల్యుఓ కృష్ణారెడ్డి, ఎమ్మార్వో సుచరిత సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## ముదిరాజ్ లకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అన్నీ అమలు చేస్తుంది ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జూలై 9 ముదిరాజ్ లకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామిలు అన్ని అమలు చేస్తుందని, బిసి డి లో ఉన్న ముదిరాజ్ లను బిసి ఏ లోకి మార్చడామే కాకుండా సుమారు వేయి కోట్ల రూపాయలతో ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటు కు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ అన్నారు. మహబూబాబాద్ లోని ఎంఎల్ఏ క్యాంపు కార్యాలయంలో మంగళవారం తెలంగాణ ముదిరాజ్ మహాసభ గోడ పత్రికను తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు గొడుగు శ్రీనివాస్ ముదిరాజ్, తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి నీలం దుర్గేష్ ముదిరాజ్, తెలంగాణ ముదిరాజ్ మహాసభ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు చిల్లా సహాదేవ్ ముదిరాజ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కాట భాస్కర్ ముదిరాజ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదిరాజ్ ల డిమాండ్ లను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టి కి తీసుకెళ్లి అమలు చేసే విధంగా కృషి చేస్తానని అన్నారుఅభయహస్తంల ముదిరాజులకు ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చేందుకు ముఖ్యమంత్రి తో మాట్లాడటం జరుగుతుందని అన్నారు. నియోజకవర్గంలోనికి ముదిరాజులకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో చీఫ్ ప్రమోటర్ కొత్తూరు రమేష్ ముదిరాజ్, జిల్లా కార్యదర్శి ఎదరబోయిన సూరయ్య, జిల్లా మహబూబాబాద్ నియెజక కన్వీనర్ గుండా వెంకన్న, జిల్లా ఉపాధ్యక్షులు రొయ్యల నాగేశ్వరరావు, పెద్ది సైదులు వివిధ మండలాల అధ్యక్షులు లింగాల పిచ్చయ్య, గంగారబోయిన శ్రీనివాస్, చిన్న గూడూరు ప్రధాన కార్యదర్శి మారబోయిన వెంకటేశ్వర్లు, నెల్లికుదురు మండల అధ్యక్షులు కుక్కల ఐలయ్య మండల ప్రధాన కార్యదర్శి గువ్వ శ్రీనివాస్, మంద వెంకన్న ఇనుగుర్తి మండల అధ్యక్షులు మల్లం యాకన్న, మండల అధ్యక్షులు పాండవులమల్లయ్య ముదిరాజ్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు..



## శీత్లా భవాని పండుగ లంబాడ సంస్కృతికి నిలువెత్తు నిదర్శనం

జన సముద్రం ప్రతినిధి మునగాల జూలై 9 మునగాల మండల సీతానగారం పరిధిలో గ్రామ పంచాయితీలోని, తండా బంజారా లంబాడీలు మాట్లాడుతూ.. శీత్లా భవాని పండుగ ప్రపంచం మొత్తంలో నివసిస్తున్న లంబాడీలు, సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే పండుగ. ఇటువంటి పండుగ తెలుగు పండుగల్లో లేదు. ఈ పండుగ బంజారా ఔన్నత్యాన్ని చాటుతుంది. ఈ పండుగ పంటపొలాలు సాగుచేసే ప్రారంభంలో ప్రారంభమవుతుంది. దీనిని ఆషాఢ మాసం లో ఒక మంగళవారం జరుపుతారు. ఇది ప్రతీ సంవత్సర మంగళవారం నాడే జరపడం ఆనవాయితీ. ఇది లంబాడీల పండుగలలో మొదటిది. ఈ పండగలో భాగంగా తాండాల సరిహద్దుల్లోని పొలిమేర, వద్ద సీత్ల భవానిని ప్రతిష్టిస్తారు. పురుషులంతా డప్పు వాయిద్యాలు వాయిస్తూ కోళ్లు, మేకలతో, మహిళలు, యువతులు బోనాలు ఎత్తుకుని నృత్యాలు చేసుకుంటూ అమ్మవారిని ప్రతిష్టించిన ప్రదేశానికి వెళ్తారు. ఈ క్రమంలో అందరు కలిసి పాటలు పాడుతారు. శీత్ల భవానీ దగ్గరకు వెళ్లి ప్రత్యేక పూజలు చేస్తారు. అమ్మవారికి నైవేద్యంగా గుగ్గిళ్లు (ఘుగ్రీ), పాయసం (లాప్సీ) సమర్పిస్తారు. కోళ్లు, మేకలు బలి ఇచ్చి వాటి పైనుంచి పశువులను దాటిస్తారు. అలా చేయడం వల్ల పిల్లలు ఆరోగ్యంగా ఉండాలని, పాడి పంటలు బాగా పండుతాయని బంజారాల నమ్మకం. దేవతను పూజించే క్రమంలో పెద్ద మనిషిని పూజారిగా ఉంచి అతని చేతుల మీదగా కార్యక్రమం నిర్వహిస్తారని సీతానగరం లంబాడీలు తెలిపారు. బంజారా మహిళలు, యువకులు, వారి కుల పెద్దలు పాల్గొన్నారు.



## వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి మొక్కలను పంపిణీ

చొప్పదండి(జనసముద్రం న్యూస్):పర్యావరణ పరిరక్షణకు మొక్కలు ఎంతగానో దోహదం చేస్తాయని చొప్పదండి మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం నీరజ అన్నారు. చొప్పదండి మున్సిపాలిటీ పరిధిలోని ఏడో వార్డులో మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం నీరజ, మున్సిపల్ కమిషనర్ కే నాగరాజు ఆధ్వర్యంలో 'వన మహోత్సవ' కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి మొక్కలను పంపిణీ చేశారు. సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం నీరజ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఇంటింటికి మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు పాటు పడాలి అని అన్నారు. మొక్కలు మానవాళికి ఎంతో ఉపయోగపడతాయన్నారు. కార్యక్రమంలో మేనేజర్ డి ప్రశాంత్ కుమార్, ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ అంజయ్య, జూనియర్ అసిస్టెంట్ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శివాని, వార్డు ఆఫీసర్లు లక్ష్మయ్య, మహేష్, సాగర్, వీరేశం, కొమురయ్య, మల్లయ్య, జ్యోతి, సుధాకర్, స్వర్ణ కుమారి, వార్డ్ ప్రజలు పాల్గొన్నారు.



### ఘనంగా జరిగిన రెవ ఫాదర్ ఈ జీవరత్నం జన్మదిన వేడుకలు

జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ప్రతినిధి జులై 9ద్వారకాతిరుమల మండలంమండలం లోని రాళ్లకుంట విచారణ గురువులు ఏలూరు మేత్రాసన యూత్ డైరెక్టర్ రెవ ఫాదర్ ఈ జీవరత్నం జన్మదిన వేడుకలను విచారణ లో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఫాదర్ జీవరత్నం మాట్లాడుతూ నేను నూతనం గా విచారణ బాధ్యతలు చేపట్టి జూలై 3 వ తారీకు కి ఒక నెల పూర్తిచేసుకొన్నాను అని,ఇప్పటికి వరకు విచారణ లో ఉన్నా 6 గ్రామలను స్వయంగా సందర్శించియున్న అని ప్రజలతో మమేకమై ఆధ్యాత్మికం గా ప్రజలను నడిపించే బాధ్యతను దేవుడు నాకు ఏలూరు మేత్రాసన కాపరి విశాఖపట్నం అగ్రమేత్రాసన అపోస్తులిక పాలనాధికారి మహా ఘనత వహించిన బిషప్ పొలిమేర జయరావు తండ్రి నాకు విచారణ ను అప్పగించి నందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అని సంతోషం గా తెలియజేసారు. ఈ సందర్భంగా పుట్టినరోజు వేడుకలలో పాలుపంచుకున్న సెంట్ జేవియర్ సిస్టర్స్ కు విచారణలోని ఉపదేశులకు విశ్వాసులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## పేద ప్రజల ప్రగతి ధ్యేయంగా ఇసుకపాలసి రూపొందించడం జరిగింది

### ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి



జనసముద్రంన్యూస్, జూలై 9, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, వెల్దుర్తి మండలం. రాష్ట్రంలోని పేద ప్రజల ప్రగతి ధ్యేయంగా అక్రమ ఇసుక తవ్వకాలను నిరోధిం చేందుకే నూతన ఇసుక పాలసీ రూపొందించడం జరిగిందని మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానం దరెడ్డి అన్నారు. మంగళవారం వెల్దుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే జె బి ఆర్ విలేక రులతో మాట్లాడారు. ఇసుక పాలసీ పై నిరంతరం విజిలెన్స్ పర్యవేక్షణ ఉంటుందన్నారు. సుప్రీంకోర్టు, హైకోర్టు, ఎన్జీటి నిబంధనలకు అనుగుణంగా పర్యావరణ పరిరక్షణ దెబ్బ తినకుండా ఇసుకను అందిస్తామన్నారు. జిల్లా స్థాయిలో కలెక్టర్ జాయింట్ కలెక్టర్లు, ఆర్డీవోలు నిరంతరం పర్యవేక్షిస్తారు అన్నారు. నాణ్యమైన ఇసుకను ప్రజలకు అందించాలన్నదే తెలుగుదేశం విధానం. అందుకు అనుగుణంగా ఇసుక పాలసీ రూపొందించడం జరిగిందని ఎమ్మెల్యే అన్నారు. కొత్త పాలసీ విధానం ద్వారా మోటార్ ఫీల్డ్ యజమానులకు కూడా లాభం చేకూరేటట్లు ఉందని గత వైసిపి ప్రభుత్వ విధానాల వల్ల లారీ ఓనర్లు గుమాస్తాలుగా పనిచేసే పరిస్థితి నెలకొన్నదని కానీ ఈ కొత్త పాలసీతో లారీ ఓనర్లకు మేలు జరిగే విధంగా ఉందని ఆయన అన్నారు.గత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఇసుక మాఫియాను నడిపిందని ఒక్క ఇసుక లోనే రూ.50 వేల ఓట్లు కొల్లగొట్టారని అన్నారు. నిరుపేదలు ఇల్లు నిర్మించుకోవాలంటే 5 లక్షల రూపాయల ఖర్చు అవుతుందని అందులో మూడు లక్షల రూపాయలు ఇసుకకే ఖర్చు చేయాల్సిన దుస్థితి గత ప్రభుత్వ హయాంలో నెలకొంది అన్నారు. గృహ నిర్మాణ సంస్థకు ఇసుక సరఫరా పేరుతో 9 లక్షల టన్నుల ఇసుకను జగన్ అనుచరులు మింగేశారని అన్నారు. వైసీపీ నేతలు మింగిన ఇసుకతో రాష్ట్రంలో 10 లక్షలకు పైగా ఇల్లులు కట్టించవచ్చు అంటే వారు ఏ స్థాయిలో ఇసుకను మింగేశారో అర్థం చేసుకోవచ్చన్నారు. ఏపీ ప్రభుత్వం తీసుకొచ్చిన ఉచిత ఇసుక విధానం వల్ల సామాన్యులకు భారీ ఊరట లభించిందని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెల రోజుల్లోనే జీవో నెంబర్ 43 ద్వారా ఇసుక పాలసీని ప్రకటించడం జరిగిందని అన్నారు.



### ప్రజల సమస్యలు పూర్తిస్థాయిలో పరిష్కరించబడాలి

### మండలాలలో ఎటువంటి సమస్యలు ఉన్న నా దృష్టికి తీసుకురండి

### జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ జూలై 10 జన సముద్రం న్యూస్అన్నమయ్య జిల్లా రాజంపేట నియోజకవర్గం లో రాజంపేట పట్టణంలో జరిగిన సమావేశంలోప్రజల సమస్యలు పూర్తిస్థాయిలో పరిష్కరించబడాలని, మండలాలలో ఎటువంటి సమస్యలు ఉన్న ఉన్నా, దృష్టికి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పేర్కొన్నారు. అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, మంగళవారం మధ్యాహ్నం రాజంపేట ఆర్డిఓ కార్యాలయంలో ఆర్డిఓ తో పాటు రాజంపేట డివిజన్ పరిధిలోని తహసిల్దార్లతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్ ఎల్ ఏ పరిధి దాటిన సమస్యలు, సిసిఆర్సి కార్డులు తదితరు అంశాలపై దృష్టి సారించి త్వరగా వాటన్నిటిని పరిష్కరించాలన్నారు. వారం వారం మండల తాసిల్దార్లతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించాలని ఆర్డీవోని ఆదేశించారు. ఈ సమావేశంలో రాజంపేట ఆర్డిఓ మోహన్ రావు రాజంపేట డివిజన్ పరిధిలోని తాసిల్దార్లు పాల్గొన్నారు.

# గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు..చట్టరీత్యా నేరం.... జిల్లా కలెక్టర్ వెల్లడి

జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ జులై 9 స్కానింగ్ సెంటర్లపై ప్రత్యేకమైన..నిఘా ఉంచాలి... ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా మెడికల్ షాపులు నిర్వహించాలి.... డ్రగ్.ఇన్స్పెక్టర్లు తనిఖీలు.ముమ్మరం చేయాలి... జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి.ఏలూరు, జూలై 09... గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరమని, అటువంటి పరీక్షలు చేసిన వారికి చేయించుకున్నవారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి స్పష్టం చేశారు. మంగళవారం కలెక్టరేట్ గౌతమీ సమావేశ మందిరంలో లింగ నిర్ధారణ నిషేధ చట్టం - 1994 అమలుపై జిల్లాస్థాయి మల్టీమెంబర్ అప్రాప్రియేట్ అథారిటీ సలహాకమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ గర్భస్థ శిశువును కాపాడాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. వైద్య ఆరోగ్య శాఖ, మహిళా అభివృద్ధి శిశు సంక్షేమశాఖ, రెవిన్యూ, పోలీస్, అధికారులు సమన్వయంతో పనిచేసి గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధ (పీసి పీఎన్ డిటి) చట్టం పటిష్ట అమలుకు పటిష్టమైన చర్యలు చేపట్టాలన్నారు. పీసి పీఎన్ డిటి చట్టం అమలుతీరు, స్కానింగ్ కేంద్రాల రిజిస్ట్రేషన్ రెన్యూవల్, డెకాయ్ ఆపరేషన్లు, ఆకస్మిక తనిఖీలను ఎన్ జివోల ప్రతినిధుల సమన్వయంతో సంబందిత అధికారులు ముమ్మరం చేయాలన్నారు.జిల్లాలో గుర్తింపు పొందిన స్కానింగ్ సెంటర్లలో ఆల్ట్రాసౌండ్ వైద్య పరీక్షలను లింగ నిర్ధారణకు ఉపయోగించుకోవడం చట్టరీత్యా నేరమని నిబంధనలకు విరుద్ధంగా లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించే స్కానింగ్ సెంటర్లపై ఉక్కుపాదం మోపాలని అధికారులను ఆదేశించారు. స్కానింగ్ ధరల పట్టికను తప్పనిసరిగా ప్రదర్శించేలా అధికారులు పర్యవేక్షించాలన్నారు. మరి ముఖ్యంగా మెడికల్ షాపుల్లో ప్రభుత్వం నిర్దేశించిన ఆదేశాలు ప్రకారం మందుల విక్రయం నిర్వహణ చేపడుతున్నదీ లేనిదీ డ్రగ్స్ అధికారులు తనిఖీలు ముమ్మరం చేయాలన్నారు. వైద్యులు ఇచ్చిన మందుల చీటీ ప్రకారమే మెడికల్ షాపుల్లో సంబంధిత మందులు విక్రయించాలన్నారు. దీనిపై సంబంధిత అదికారులు ముమ్మర తనిఖీలు చేపట్టాలని తనిఖీలలో ప్రభుత్వ మార్గదర్శకాలను పాటించని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజలు ఎట్ట పరిస్థితిలోను డాక్టర్ సలహా మేరకే

## జిల్లాను కుష్టువ్యాధి రహితంగా..తీర్చిదిద్దాలి

### ముమ్మరంగా అవగాహన కార్యక్రమాలు...

జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ జూలై 9ఈనెల 18 నుంచి ఆగస్టు 2వరకు ఇంటింటి సర్వే.... జిల్లా కలెక్టర్ కె. వెట్రి సెల్విలిఏలూరు,జూలై 09: జిల్లాలో కుష్టువ్యాధిని పూర్తిగా నిర్మూలించే కార్యక్రమంలో భాగంగా ప్రారంభదశలోనే కుష్టువ్యాధిని గుర్తించి సకాలంలో యండిటి చికిత్సను అందించేందుకు పటిష్టమైన కార్యాచరణ అమలు చేయాలని సంబంధిత వైద్యాధికారులను జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఆదేశించారు. మంగళవారం గౌతమీ సమావేశ మందిరంలో జాతీయ కుష్టువ్యాధి నిర్మూలన కార్యక్రమం నిర్వహణపై వివిధ శాఖల అధికారులతో సమన్వయకమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కుష్టువ్యాధి గ్రస్తులను గుర్తించే కార్యక్రమం, వ్యాధి నిర్మూలన అవగాహన పోస్టర్లను కలెక్టర్ కె. వెట్రిసెల్వి విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వ్యాధి వ్యాప్తికి కారణాలను గుర్తించి, వాటిని నివారించాలని సూచించారు. జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలనా కార్యక్రమంలో భాగంగా ఈనెల 18 నుంచి ఆగస్టు 2 వరకు జిల్లాలో ఇంటింటి సర్వే చేపట్టనున్నారు. జిల్లాలో కుష్టువ్యాధి వ్యాప్తి చెందడానికి వీల్లేదని స్పష్టం చేశారు. వ్యాధిని సంపూర్ణంగా నిర్మూలించేందుకు తగిన చర్యలు చేపట్టాలని ఇందుకు ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలన్నారు. అవగాహన ద్వారా వ్యాధిని చాలావరకు అరికట్టవచ్చునని, వ్యాధిగ్రస్తులను ముందుగానే గుర్తించవచ్చునని సూచించారు. దీనికోసం వివిధ ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాలని, ఈ వ్యాధి కారణాలు, చికిత్స, నివారణ చర్యలను ప్రజలకు వివరించాలని కోరారు. మహిళా సంఘాల సభ్యులకు అవగాహన కల్పించాలన్నారు. ప్రతీ పాఠశాలలో ప్రతీ విద్యార్థినీ తనిఖీ చేసి, స్పర్శ లేని మచ్చలు, ఇతర లక్షణాలు ఏమైనా ఉంటే గుర్తించాలన్నారు. కుష్టువ్యాధిని ముందుగానే గుర్తించడం ద్వారా అంగవైకల్యాన్ని నివారించవచ్చునని, అలాగే ఈవ్యాధిని ఎండిటి చికిత్సతో పూర్తిగా నయం చేయవచ్చునని సూచించారు. జిల్లాలోని ప్రతీ ఇంటిలో సర్వే జరగాలని స్పష్టం చేశారు. కేవలం మన ప్రాంతంలోనే ఈ వ్యాధిగ్రస్తుల సంఖ్య ఎక్కువగా ఉండటానికి తగిన శాస్త్రీయ కారణాలను అన్వేషించాలని సూచించారు. జిల్లా ఆసుపత్రులు కూడా తమవద్దకు వచ్చే రోగుల్లో కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించి, చికిత్స అందించేందుకు కృషి చేయాలని ఆదేశించారు. సర్వే కోసం ఇంటివద్దకు వచ్చే ఆశావర్కర్లు, వైద్య సిబ్బందికి ప్రజలు పూర్తిగా సహకరించాలని, తమ దేహంపై స్పర్శలేని మచ్చలు, వ్యాధి ఇతర లక్షణాలు ఏమైనా ఉంటే

## రాజంపేటలోని అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ జూలై 10 జనసముద్రం న్యూస్ అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, మంగళవారం ఉదయం రాజంపేట మండలం, అరుంధతి వాడలో గల అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, అంగన్వాడీ కేంద్రంలోని సూపర్వైజర్ ను మరియు ఉద్యోగులను వివిధ విషయాలపై ప్రశ్నించారు. 13 మంది పిల్లలకు గాను ముగ్గురు పిల్లలు మాత్రమే ఉం డడం, మధ్యాహ్నం 12 అయినప్పటికీ భోజనాన్ని తయారు చేయకపోవడం, రిజిస్టర్ లను సవ్యంగా నిర్వహించకపోవడం పట్ల అంగన్వాడి ఉద్యోగుల పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. అంగన్వాడి సూపర్వైజర్ అంగన్వాడి కేంద్రాలను తనిఖీ చేయకపోవడం పట్ల ఆమెపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ విషయంపై సూపర్వైజర్ కు మరియు అంగన్వాడి కేంద్రంలో పనిచేసే ఉద్యోగులకు షోకాజు నోటీసులు జారీ చేశారు. త్వరలో ఇదే అంగన్వాడీ కేంద్రానికి మళ్ళీ వస్తానని, పూర్తిస్థాయిలో అంగన్వాడీ కేంద్రం నిర్వహించబడాలని ఆదేశించారు. అనంతరం, ఆర్డీవో కార్యాలయంలో జరిగిన సమీక్షలో ఈ విషయంపై ప్రస్తావిస్తూ .... ఆర్డిఓ, తాసిల్దార్లు, అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేయాలని ఆదేశించారు. ఈ తనిఖీలో రాజంపేట ఆర్డిఓ మోహన్ రావు, రాజంపేట తాసిల్దార్, తదితరులు పాల్గొన్నారు.



### కృష్ణ మూర్తి పార్థివ దేహానికి నివాళులు అర్పించిన యాగంటి

జనసముద్రంన్యూస్, జూలై 9, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, దుర్గి మండలం. మండలంలోని శ్యామరాజుపురం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త మారెబోయిన కృష్ణ మూర్తి యాదవ్ అకాల మరణం చెందారు. వారి అకాల మరణానికి చింతిస్తూ వారి పార్థివ దేహానికి మాచర్ల టీడీపీ సీనియర్ నాయకులు, మార్కెట్ యార్డ్ మాజీ ఛైర్మన్ యాగంటి మల్లిఖార్జునరావు ఘనంగా నివాళులర్పించి వాళ్ల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



మందులను వేసుకోవాలే తప్పా షాపుల్లో మందులు కొని వేసుకోవడం వల్ల వచ్చే అనర్థాలపై సంబంధిత అధికారులు అవగాహన కార్యక్రమంలో వివరించాలని సూచించారు. అదే విధంగా గ్రామాల్లో ఆర్ఎంపి డాక్టర్ల యొక్క వైద్య చికిత్సపై కూడా సంబంధిత అధికారులు ఆరా తీయాలని తెలిపారు.ఈ సందర్భంగా గత కమిటీ సమావేశంలో ఆమోదించిన అంశాలపై కలెక్టర్ సమీక్షించారు. బాలిక సంరక్షణకు గ్రామస్థాయిలో ఎఎన్ఎం లు, ఆశా వర్కర్లు, అంగన్వాడీల సిబ్బంధిని బాగస్వామ్యం చేయాలని సూచించారు. అలాగే 18 సంవత్సరాలు దాటిన బాలికలకు, గర్భిణీస్త్రీలకు లింగ నిర్ధారణ స్కానింగ్ పై అవగాహన కల్పించాలని తరచూ క్షేత్రస్థాయిలో అధికారులు అవగాహన కార్యక్రమాలను పరిశీలించాలన్నారు. సమావేశంలో అధనపు ఎస్పీ స్వరూపరాణి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా. ఎస్. శర్మిష్ట, డిఐవో డా. నాగేశ్వరరావు, ఐసిడిఎస్ పిడి కె. పద్మావతి, డిసిపివో సూర్యచక్రవేణి, జిల్లా రెడ్ క్రాస్ సంస్థ చైర్మన్ బి.వి. కృష్ణారెడ్డి, ఆరోగ్యశ్రీ జిల్లా కో-ఆర్డినేటర్ డా. రాజేష్, పలువురు వైద్యులు, ఎన్ జివోలు పాల్గొన్నారు




వివరాలను వారికి తెలియజేసి, కుష్టురహిత జిల్లాగా మార్చేందుకు తమవంతు సహకారం అందించాలని కలెక్టర్ కోరారు.కుష్టువ్యాధి లక్షణాలు ఇవే....చర్మంపై స్పర్శ, నొప్పి, దురద లేని మచ్చలు, చర్మంపై ఎర్రని లేదా రాగిరంగు మచ్చలు, చెవులపై, వీపుపై, ఎదపై నొప్పిలేని బుడిపెలు, కనురెప్పలు పూర్తిగా మూయలేకపోవడం, కనుబొమలు, కనురెప్పల వెంట్రుకలు రాలిపోవడం, నొప్పిగా ఉన్న నరములు, చేతులు, పాదాలు, నరాల్లో తిమ్మిర్లు, అరిచేతులు, పాదాలు స్పర్శ లేకపోవడం, పొడిబారిపోవడం, చేతులు, పాదాల్లో నొప్పి తెలియని గాయాలు, పుండ్లు, చేతివేళ్లు, కాలివేళ్లు వంకర్లు తిరిగి అంగవైకల్యం రావడం, చల్లని, వేడి వస్తువులను గుర్తించలేకపోవడం, చేతులనుంచి వస్తువులు జారిపోవడం, మణికట్టు లేదా మడమను పైకి లేపలేకపోవడం, కాళ్లనుండి చెప్పులు జారిపోవడం వంటివి లక్షణాలు ఉంటాయన్నారు. క్షయవ్యాధి నివారణకు కృషి.చేయాలి....సమాజంలో క్షయవ్యాధి నివారణకు అందరూ కృషిచేయడంతోపాటు వ్యాధిపట్ల అందరిలో అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి సూచించారు. వ్యాధిసోకిన వారికి 6 నెలలుపాటు తప్పనిసరిగా మందులు వాడేలా విస్తృత అవగాహన కల్పించాలన్నారు. క్షయవ్యాధితో బాధపడుతున్న వారికి ప్రభుత్వపరంగా కల్పిస్తున్న సదుపాయాలను వివరించాలన్నారు. టి.బి. నిర్ధారణ పరీక్షలు, మందులు ఉచితంగా అందజేయడం జరుగుతున్న విషయాన్ని తెలియపరచాలన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో వైద్యులతోపాటు సిబ్బంది పర్యటించి బాధితులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా. ఎస్. శర్మిష్ట, జిల్లా కుష్టు మరియు టిబి నివారణాధికారి కె. సత్యనారాయణ, డిఐవో డా. నాగేశ్వరరావు, పలువురు వైద్యులు పాల్గొన్నారు.

### కుట్టు మిషన్ సృష్టికర్త విలియమ్స్ హూవే జయంతి వేడుకలు



( జన సముద్రం న్యూస్ గోపాలపురంనియోజకవర్గం ప్రతినిధి )ద్వారకాతిరుమల, జులై 9: విలియమ్స్ హూవే 9-7-1819సంవత్సరంలో జన్మించారు 48 సంవత్సరాలకే ఆయన స్వర్గస్తులైనారు.ఆయనని స్మరించుకుంటూ ద్వారకాతిరుమల సూర్య టైలర్ షాప్ నందు విలియమ్స్ హూవే పుట్టినరోజు వేడుకలు ద్వారకాతిరుమల గ్రామం మండలం .టైలర్స్ లందరూ సమక్షంలో కేక్ కటింగ్ కోసుకొని స్వీట్లు పంచుకొని ఘనంగా నిర్వహించు కున్నారు. ఈ కార్యక్రమానికి నేలటూరిసత్యనారాయణ ,జంగం లక్ష్మణరావు,షేక్ పెన్ టు సాహెబ్, ఎడ్లపల్లి శ్రీనివాస్ ఎంట్రపాటి మోజెష్, తమ్మిశెట్టి.వెంకటరమణ, ఎడ్లపల్లి నటరాజ్,, సవరం వాణి దుర్గ, గుడివాడ అంజలిదేవి,వర్ధినీడి రంగ నాగలక్ష్మి, మనుబోలు అరుణ తదితరులు పాల్గొన్నారు.



### మాచర్ల రూప్ లైన్ కాలనీలో జరిగిన మెస్సీయ నియోజకవర్గ పాస్టర్స్ కమిటీ మీటింగ్

జనసముద్రంన్యూస్, జులై 9, పల్నాడు జిల్లా, మాచర్ల. మెస్సీయ నియోజకవర్గ పాస్టర్స్ కమిటీ మీటింగ్ మాచర్ల రూప్ లైన్ కాలనీలో మెస్సియ ప్రార్థన మందిరంలో మంగళవారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈసందర్భంగా నియోజకవర్గ అధ్యక్షులు పాస్టర్ జోషఫ్ గారు మాట్లాడుతూ పాస్టర్ లందరూ ఐక్యత కలిగి ఉండాలని అన్నారు .వాక్యం అందించినవారు మాచర్ల బాప్టిస్ట్ చర్చి పాస్టర్ రవికుమార్ గారు పాస్టర్స్ అందరూ పిలుపు కలిగి పరిశుద్ధత కలిగి విశ్వాసం కలిగి ఉండాలని అన్నారు. దుర్గి మండలం ప్రెసిడెంట్ పాస్టర్ జాను గారు మాట్లాడుతూ పాస్టర్స్ ఏదైనా సమస్య వస్తే ఈ ఫెలోషిప్ అండగా ఉంటుందని తెలియజేశారు. మాచర్ల రూరల్ ప్రెసిడెంట్ పాస్టర్ పొన్నాల ప్రవీణ్ గారు మాట్లాడుతూ ప్రతి నెల సభ్యత్వం కట్టాలని ఐడి కార్డులు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు మాచర్ల టౌన్ ప్రెసిడెంట్ పాస్టర్ పొట్టి పోగు మరియదాసు మాట్లాడుతూ ఎ డినామినేషన్ కి సంబంధం లేకుండా సంబంధం అందరూ ఐక్యతగా ఫెలోషిప్ నీ ముందుకు తీసుకుని వెళ్లాలని మాట్లాడారు రెంటచింతల ప్రెసిడెంట్ కే మోషే గారు మాట్లాడుతూ సూచించారు సేవకులు అందరూ ప్రేమ కలిగి ఐక్యత కలిగి నడుచుకోవాలని మాట్లాడారు కారంపుడి ప్రెసిడెంట్ పాస్టర్ పాల్ నాయక్ గారు మాట్లాడుతూ ఫెలోషిప్లో అందరూ కలిసికట్టుగా పనిచేయాలని మాట్లాడారు .కమిటీ సభ్యులందరూ పాల్గొని దేవుని మహిమ పరిచారు.

## కలెక్టరేట్ ముందు వీఆర్ఏల నిరసన



యాదాద్రి భువనగిరి జిల్లా
జూలై.09,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్ భువనగిరి:–వీఆర్ఏలను విధులలోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ ఎదుట మంగళవారం నిరసన వ్యక్తం చేశారు.జీవో 81 ప్రకారం 60 ఏళ్ల లోపు వారిని 61 ఏళ్లు నిండిన ఉద్యోగుల వారసులను విధులలోకి తీసుకోవాలని కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు.వీఆర్ఏలను గత ప్రభుత్వం 81వ జిఓ ప్రకారం రాష్ట్ర వ్యాప్తంగా 20,555 వీఆర్ఏలు ఉంటే 16,758 మందిని విధుల్లోకి తీసుకుంది.మిగతా 3,797 మందిని ఎలక్షన్ల తర్వాత తీసుకుంటామని ఇప్పుడు పట్టించుకోవడం లేదన్నారు.ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లాలోని వీఆర్ఏలు పాల్గొనడం జరిగింది.

## సీతక్కకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన వడ్లమూడి సురేష్

**సీతక్కను కలిసి శాలువాతో సన్మానించిన కాంగ్రెస్ మండల పార్టీ మాజీ అధ్యక్షులు వడ్లమూడి సురేష్.**



జనసముద్రం న్యూస్ జూలై 9
మహబూబాద్ జిల్లా బయ్యారం మండలం గంధంపల్లి నివాసి కాంగ్రెస్ మాజీ మండల పార్టీ అధ్యక్షులు వడ్లమూడి సురేష్ ఈరోజు ములుగు జిల్లా ఎమ్మెల్యే కార్యాలయంలో సీతక్క జన్మదిన వేడుకల్లో పాల్గొని పూల బొక్కేస్తూ శాలువాతో సన్మానించారు.

తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు ధనసరి అనసూయ (సీతక్క) పుట్టినరోజు సందర్భంగా బయ్యారం మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మండల అధ్యక్షులు వడ్లమూడి సురేష్ వర్కింగ్ ప్రెసిడెంట్ గోగినేని సీతారామయ్య అలాగే సీతక్కతో మాట్లాడుతూ మంత్రివర్యులుగా తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథకంలో ముందుకు నడిపించాలని, రాష్ట్రవ్యాప్తంగానే కాకుండా దేశవ్యాప్తంగా ప్రజల మన్ననలు పొందాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గంగారం మండల కేంద్రం లో
## ఘనంగా మంత్రి వర్యులు సీతక్క జన్మదిన వేడుకలు



జన సముద్రం న్యూస్ రిపోర్టర్ 09జూలై 2024 గంగారం మండల కేంద్రం లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాడి వెంకటేశ్వర్లు నేతృత్యం లో తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్. స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డా.దనసరి అనసూయ సీతక్క53 వ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు భారీ కేకు కట్ చేసి ప్రజా సేవకురాలు మంత్రి వర్యులు సీతక్క కు హృదయపూర్వక జన్మదిన శుభాక్షాంక్షలు తెలిపారు ఒకరికొకరు మిఠాయిలు పంచుకుని సంబరాలు చేసుకున్నారు ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జాడి వెంకటేశ్వర్లు మాజీ ఎంపీపీ సువర్ణపాక సరోజన జగ్గారావు జడ్పిటీసీ ఈసం రమ సురేష్ మండల ఉపాధ్యక్షులు ముడిగ పొతయ్య ప్రధాన కార్యదర్శి రాదారపు కొమరయ్య కిసాన్ సెల్ అధ్యక్షులు దనసరి సారయ్య యూత్ అధ్యక్షులు ముడిగ విజయ్ మహిళా అధ్యక్షురాలు ఈసాం నర్సక్క మాజీ సర్పంచ్ వెంకటలక్ష్మి మహేందర్ బాణోత్ బాలు ఎన్యూరోలర్ జనగాం రామస్వామి జున్ను అశోక్ మోకల శ్రీనివాస్ బొజ్యా నాయక్ కాంగ్రెస్ నాయకులు బుర్క యాదగిరి జెజ్జరి రాము జెజ్జరి ముత్తయ్య సురేష్ అరెం లక్షమయ్య ఆంజనేయులు సీతక్క అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## పంచాయతీ కార్మికుల సేవలు ప్రశంసనీయం



జన్నారం మండలం విలేఖరి,
జనసముద్రం న్యూస్, జూన్ 9
జన్నారం పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో పంచాయతీ కార్మికుల సేవలు ప్రశంసనీయమని పోన్కల్ గ్రామ ఈవో రాహుల్ అన్నారు. వర్షాకాలం ప్రారంభమైన దృష్ట్యా పోన్కల్ గ్రామ పంచాయతీలో పనిచేసే కార్మికులకు మంగళవారం సాయంత్రం ఆ పంచాయతీ కార్యాలయం ఆవరణలో రైన్ కోట్లను అందజేశారు. వర్షాలు పడే సమయంలో పంచాయతీ కార్మికులు విధులను ఇబ్బంది లేకుండా నిర్వహించేందుకు రైన్ కోట్లను పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ విద్యార్థి దినోత్సవ వేడుకలు
## ఏబీవీపీ చొప్పదండి నగర్ శాఖ ఆద్వర్యంలో




చొప్పదండి(జనసముద్రం న్యూస్):
అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ చొప్పదండి నగర శాఖ ఆధ్వర్యంలో 76వ ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర లా స్టూడెంట్స్ ఫోరమ్ కో కన్వీనర్ నక్క ప్రమోద్ కుమార్ పాల్గొని జెండా ఎగరవేయడం జరిగింది. అలాగే విద్యార్థులను ఉద్దేశించి విద్యార్థి పరిషత్ 76 ఏళ్ల నుండి చేసిన ఉద్యమాలను మరియు విద్యార్థి పరిషత్ చేసిన దేశం కోసం పని చేసిన గొప్పతనాన్ని చెప్పడం జరిగింది అలాగే విద్యార్థి పరిషత్ లో అనేకమంది ప్రాణ త్యాగాలు చేసిన వారిని కూడా స్మరించుకోవడం జరిగింది. విద్యార్థి పరిషత్ జ్ఞానం, శీలం, ఏకత, ద్వారా ఏదైతే పనిచేస్తుందో ఆ యొక్క గొప్పతనాన్ని విద్యార్థులకి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్ఎఫ్ డీ కన్వీనర్ రాజు,
నగర కార్యదర్శి భీమనాథిని వరుణ్, నాయకులు ప్రశాంత్, కుమార్, వెంకటేష్, అజయ్, శ్రీనివాస్, అభినయ్, శ్రీహరి, మణికంఠ, ఆదర్శ్, తదితరులు పాల్గొన్నారు.

## 75వ వన మహోత్సవ కార్యక్రమంలో
## మొక్కలు నాటిన ఎమ్మెల్యే మురళి నాయక్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ జూలై 9
మహబూబాద్మున్సిపాలిటీపరిధిలోని జామండ్లపల్లి ఆవరణలో ఉన్నటువంటి ఫారెస్ట్ ఎఫ్ఓ ఆఫీస్ ఆవరణలో నిర్వహించినటువంటి 75వా వాన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటిన మహబూబాబాద్ శాసనసభ్యులు శ్రీ డాక్టర్ భూక్య మురళి నాయక్ ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా ఒక మొక్కను నాటి దానిని రక్షించవలసిందిగా కోరారు ఈరోజు మీరు నాటే మొక్క రేపటి మానవాళికి రక్షణ కవచంగా మారుతుందన్నారు వన రక్షిత రక్షిత అన్న నినాదాన్ని ప్రతిఒక్క కాంగ్రెస్ కార్యకర్త నాయకులు పాటించి ఈ యొక్క మొక్కలు నాటి కార్యక్రమాన్ని తమ తమ గ్రామాల్లో నిర్వహిం చవలసిందిగా కోరారు ఈ మొక్కలు నాటే కార్యక్రమంలో యువత చురుగా పాల్గొనాలని నేటి తరానికి ఆక్సిజన్ ఎంతో అవసరమా తెలుసు కోవాలన్నారు

**మొక్కలు నాటుదం**

మానవాళిని పారి రక్షిద్దాం ఈ కార్యక్రమంలో మహబూబ్నగర్ డిస్ట్రిక్ట్ ఎఫ్ఓ ఆఫీసర్ గారు జాయింట్ కలెక్టర్ మరియు పట్టణ నాయకులు జిల్లా నాయకులు జామల్లపల్లి వార్డు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో కార్యకర్తల సంబరాలు



జనసముద్రం న్యూస్, పినపాక, జూలై 9.
పిసిసి ఉపాధ్యక్షులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసిసి అధ్యక్షులు, భద్రాచలం మాజీ శాసనసభ్యులు పొదెం వీరయ్యకు తెలంగాణ రాష్ట్ర అటవీ శాఖ కార్పొరేషన్ చైర్మన్ గా నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ పినపాక మండల కాంగ్రెస్ అధ్యక్షులు గొడిశాల రామనాథం ఆధ్వర్యంలో బయ్యారం క్రాస్ రోడ్ లో విజయోత్సవాలు నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి జై పోదేం, వీరన్న నాయకత్వం వర్ధిల్లాలి అనే నినాదాలతో భారీ సంఖ్యలో ర్యాలీగా బయలుదేరి క్రాస్ రోడ్ జంక్షన్ లో టపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం రామనాథం మాట్లాడుతూ నీతికి, నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం పోదేం వీరయ్య ,అడవి తల్లి బిడ్డగా వీరన్న ఏజెన్సీలో నెలకొన్న పోడు భూముల వివాదాలు పరిష్కరిస్తారనే నమ్మకంతో ముఖ్యమంత్రి ఈ నిర్ణయం తీసుకోవడం, రాష్ట్ర అటవీశాఖకార్పొరేషన్చైర్మన్గానియమించినందుకు ముఖ్యమంత్రి కి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు కొంబత్తిని శ్రీనివాస్, జనరల్ సెక్రటరీ జక్కా వెంకటేశ్వర్లు,మండల మైనారిటీ అధ్యక్షులు షేక్ మదర్ సాహెబ్, ఎస్టీ సెల్ నాయకులు కొమరం రమేష్, యాలం బుజ్జిబాబు, రైతు కిసాన్ నాయకులు ఏలూరి వెంకట రెడ్డి, సీనియర్ నాయకులు గంగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, తాల్లూరి కాంతారావు,వంక నరసింహారావు, కాయం జగపతి రావ్, కొమరం వెంకటేశ్వర్లు, మునిగల వెంకటేశ్వర్లు, స్వతంత్ర రెడ్డి, చెట్టిపల్లి గంగరాజు, యువనాయకులు కొండేరు సంపత్, బోడ లక్ష్మణ్ రావ్, గిద్దె వరుణ్ పాల్గొన్నారు.

## రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ గా కాల్వ సుజాత నియామకం పట్ల హర్షం.

**సి ఎం రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే మందుల శామ్యూల్ చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన ఆర్యవైశ్యులు**



తుంగతుర్తి ప్రతినిధి జూలై 9 జనసముద్రం న్యూస్ సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ గా కాల్వ సుజాత నియామకం పట్ల మండల ఆర్యవైశ్యుల నాయకులు మంగళవారం హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఓరుగంటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే మందుల శామ్యూల్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వాలు ఆర్యవైశ్యులను పట్టించుకున్న పాపాన పోలేదని, మొదటిసారిగా రాష్ట్రంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ ను ఏర్పాటుచేసిన సీఎంరేవంత్ రెడ్డికి రుణపడి ఉంటామని అన్నారు. ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటుతో ఆర్యవైశ్యులకు విద్యా,వైద్యం,ఉద్యోగాల నియామకాల్లో రిజర్వేషన్లు అందుతాయని, ఆర్యవైశ్యుల సంక్షేమానికి కృషి చేస్తున్న ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు
. ఈ కార్యక్రమంలో..... ఆర్యవైశ్య సంఘం జిల్లా నాయకులు ఓరుగంటి సత్యనారాయణ బండారు దయాకర్, ఈగల లక్ష్మయ్య, మండల ప్రధాన కార్యదర్శి ఈగ నాగన్న, పోలవరపు సంతోష్, ఓరుగంటి అంతయ్య, సత్యనారాయణ, బండారు నాగన్న, తల్లాడ శ్రీను, తల్లాడ కేదారి, తల్లాడ బిక్షం, తల్లాడ శ్రీహరి, రాజు, సత్యనారాయణ, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పెన్షన్లు పెంచే వరకు రేవంత్ సర్కార్ పై రాజీలేని పోరాటం కొనసాగిస్తాం

**భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్**



జనసముద్రం ప్రతినిధి మునగాల జులై 9:
అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వికలాంగులు వృద్ధులు వితంతువులు గీత కార్మికులు బీడీ కార్మికుల పెన్షన్లు పెంచే వరకు రేవంత్ సర్కార్ పై రాజీలేని పోరాటం కొన సాగిస్తామని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ అన్నారు మంగళవారం మునగాల మండలం కలకోవా గ్రామంలో నిర్వహించిన సంఘం మండల ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన నెల నుంచే ఆసరా పెన్షన్లు పెంచుతామని చెప్పిన నాటి పిసిసి అధ్యక్షుడు నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్లు పెంచకుండా తాత్సారం చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఆసరా పెన్షన్లు అన్నింటిని పెంచాలని కోరుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ నియోజకవర్గం నుంచే తమ కొట్లాటను ప్రారంభిస్తామని ఇటీవల ముఖ్యమంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న వికారాబాద్ జిల్లా కలెక్టరేట్ల్ ఎదుట శాంతియుత మార్గంలో ధర్నాను నిర్వహించి కలెక్టర్ కు సమస్యలపై వినతి పత్రం ఇచ్చేందుకు వెళుతున్న తమను అడ్డుకునేందుకు భారీ స్థాయిలో పోలీస్ యంత్రాంగాన్ని దించి నిర్బంధించేందుకుప్రయత్నించటంహేమమైనటువ ంటి చర్య అని హక్కుల సాధనకై పోరాటం చేస్తున్న తమపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్ని అక్రమ కేసులు నిర్బంధాలు చేసిన భయపడే ప్రసక్తి లేదని త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ నియోజకవర్గం నుంచి అసెంబ్లీ వరకు వేలాదిమంది వికలాంగులతో పాదయాత్ర నిర్వహించేందుకు కార్యచరణ రూపొందిస్తున్నట్లు తెలిపిన ఆయన ఈనెల 21 22 23 తేదీలలో వరంగల్ జిల్లాలో జరిగే రాష్ట్ర కార్యవర్గసమావేశాల్లో పాదయాత్ర విధివిధానాలపై సుదీర్ఘంగా చర్చించి ఉద్యమ కార్యచరణను ప్రకటించి పెన్షన్ పెంపు ఆర్టీసీలో వికలాంగుల ఉచిత ప్రయాణం వికలాంగుల బ్యాక్లాగ్ ఉద్యోగాల భర్తీ మరియు పలు ప్రధాన డిమాండ్ల సాధనకై శాంతియుత మార్గంలో తమ పోరాటాలను ఉధృతం చేస్తామని తెలిపారు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లూరి ఈదయ్య బాబు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సంఘం జిల్లా కార్యవర్గ సభ్యుడు గోగుల శేఖర్ రెడ్డి సంఘం మునగాల మండల అధ్యక్షుడు గోపిరెడ్డి మదన్ మోహన్ రెడ్డి సంఘం జిల్లా యువజన భాగం నాయకులు గుంటి శివ కుమార్ ఆరూరి బాబు వెంకన్న తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు గారి జన్మదిన వేడుకలు



సంగారెడ్డి జిల్లా ఝరసంగం మండలం
జనసముద్రం ప్రతినిధి, 09జులై:
ఝరసంఘం:శ్రీ దక్షిణ కాశిగా ప్రసిద్ధి చెందిన శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి దేవాలయం లో జహీరాబాద్ శాసనసభ్యులు శ్రీ కొనింటి మాణిక్ రావు గారి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ముందుగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వెంకటేశం, మాజీ మండల పార్టీ అధ్యక్షులు బొగ్గుల సంగమేశ్వర్ పాటిల్, ఝరసంగం సర్పంచ్ మాజీ సర్పంచ్ మండల పోరం మాజీ అధ్యక్షుడు జగదీశ్వర్, కేతకి ఆలయ కమిటీ మాజీ చైర్మన్లు నరసింహ గౌడ్, వెంకటేశం గుప్తా, ఝరసంఘం గ్రామ అధ్యక్షులు ఎజాజ్ బాబా, మాజీ సర్పంచులు శ్రీనివాస్ రెడ్డి, పరమేశ్వర పాటిల్, ప్రభు పాటిల్, యువ నాయకులు సొహెల్, కమల్ పల్లి గ్రామ అధ్యక్షుడు విజయ్ పాటిల్, మాజీ ఆలయ కమిటీ ధర్మకర్తలు నాగన్న పాటిల్, నాగేశ్వర్ సజ్జన్, మాజీ ఎంపీటీసీ రాజు, మాజీ ఉపసర్పంచులు శివశంకర్, మాణిక్ యాదవ్, ఫరూఖ్, నాయకులు సిద్దన్న పాటిల్, నరసింహులు దేవపుత్ర, సంగమేశ్వర్, భోజిరెడ్డి కృష్ణ అజీమ్, తదితరులు ఉన్నారు.

# వాహనాలను తనిఖీ చేసిన హుజురాబాద్ ఏసిపి.

## మైనర్లకు వాహనాలు ఇస్తే యజమానులపై కేసులు, భారీ జరిమానాలు విధిస్తాము.

జనసముద్రం జూలై09:
జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి:
కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలోని ప్రముఖ వ్యాపార కేంద్రమైన జమ్మికుంట లో మంగళవారం రోజున జమ్మికుంట పోలీస్ సిబ్బంది వాహనాల తనిఖీలు చేపట్టి నెంబర్ ప్లేట్ లేని వాహనాలను, మైనర్లు నడిపిన వానలతో పాటు త్రిబుల్ రైడ్ చేసిన వాహనదారులను గుర్తించి పోలీస్ స్టేషన్ కు తరలించారు.
53 ద్విచక్ర వాహనాలను పోలీసులు తనిఖీల్లో పట్టుకుని స్టేషన్ కు తరలించగా హుజురాబాద్ ఏసిపి సిహెచ్ శ్రీనివాస్ జి వానదారులకు కౌన్సిలింగ్ నిర్వహించారు.
ఈ సందర్భంగా ఏసీపీ సిహెచ్ శ్రీనివాస్ జి వాహన దారులతో మాట్లాడుతూ ప్రతి వాహనానికి నంబర్ ప్లేట్ కనబడే విధంగా ఉండాలని, నెంబర్ ప్లేట్ల పైన అనవసరమైన రాతలు రాయవద్దని సూచించారు.
దానితోపాటుమైనర్లకువాహనాలుఇస్తేయజమానుల





పై కేసులు నమోదు చేస్తామని,
భారీగా జరిమానాలు కూడా విధించబడతాయని తెలిపారు. ఒక్కొక్క ద్విచక్ర వాహనంపై ముగ్గురు వ్యక్తులు ప్రయాణం చేస్తున్నారని ఇది చట్ట వ్యతిరేకమని ఇకపై ఎవరైనా వాహనానికి సంబంధించిన పేపర్లు లేకుండా నెంబర్ ప్లేట్లు లేకుండా త్రిబుల్ రైడ్ చేసిన మైనర్లకు వాహనాలు ఇచ్చిన చట్టపరంగా తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అంతేకాకుండా వాహన దారులకు నూతన చట్టాలపై అవగాహన కల్పించారు.
ఏవిషయంలోనైనా పోలీసులు మీకు సహకరిస్తారని పోలీసులకుమీరుకూడాసహకరించాలనిచట్టబద్ధం గా ఏ పనైనా పోలీసులు చేస్తారని చట్ట వ్యతిరేక పనులు చేస్తే మాత్రం కఠినంగా శిక్షించాల్సి వస్తుందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.
ఈ కార్యక్రమంలో జమ్మికుంట పట్టణ సిఐ వరగంటి రవి, ఎస్సై రాజేష్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మంగళవారం నాడు, హైదరాబాద్ నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి వనమహొత్సవం, మహిళ శక్తి క్యాంటీన్స్, ప్రజా పాలన సేవా కేంద్రాలు, అమ్మ ఆదర్శ. వ్యవసాయం , హెల్త్, ధరణి , ఉద్యోగుల బదిలీలు,తదితర అంశాలపై రాష్ట్రం లోని అన్ని జిల్లాల కలెక్టర్లుతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు,

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ జూలై 9
మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ మొదటి అంతస్తు లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం నుండి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్,అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో (రెవెన్యూ) డేవిడ్, జిల్లా అటవీ శాఖ అధికారి బత్తుల విశాల్,తదితరులతో కలిసి పాల్గొన్నారు,
క్షేత్రస్థాయిలో వన మహొత్సవం, ప్లాంటేషన్ జియోట్యాగింగ్,మహిళాశక్తిక్యాంటీన్, వ్యవసాయం, సీజనల్ వ్యాధులు, అమ్మ ఆదర్శ పాఠశాలలు, ధరణి,పారదర్శకంగా బదిలీలు, తదితర అంశాలపై తీసుకోవలసిన చర్యల గురించి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి కలెక్టర్లకు దిశా నిర్దేశం చేశారు, ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం






సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి సంబంధిత అధికారులకు వారి వారి అంశాలలో ఎలాంటి పెండింగులు జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు,
ఈవీడియోకాన్ఫరెన్స్‌లో డోర్నకల్, మహబూబాబాద్ ఆర్డీఓలు నరసింహ, అలివేలు, జడ్పీ సీఈఓ నర్మద,డీపీఓ హరిప్రసాద్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారినీడాక్టర్‌కళావతిభాయ్,డిఎఓ అభిమన్యుడు, డీఈఓ రామారావు, కలెక్టరేట్ పరిపాలన అధికారి వెంకటరమణ, సంబధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్ర సచివాలయంలో పలువురు మంత్రులతో బత్యాల చంగల్ రాయులు(BCR) భేటీరైల్వేకోడూరు, రాజంపేట నియోజకవర్గాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలి

**✧రైల్వేకోడూరు, రాజంపేట నియోజకవర్గాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలి**
**✧వివిధ శాఖల మంత్రులను కోరిన టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల**

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్
రిపోర్టర్ జూలై 10 జన సముద్రం న్యూస్
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయం అమరావతిలో మంగళవారంనాడుజలవనురుశాఖ మంత్రివర్యులు నిమ్మలరామానాయుడు.,విద్యుత్‌శాఖమంత్రివర్యులు గొట్టిపాటి రవికుమార్., ప్రొహిబిషన్ & ఎక్సైజ్ – గనులు &భూగర్భ శాస్త్ర శాఖ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర., వ్యవసాయ, పశుసంవర్ధక, మార్కెటింగ్, సహకార మరియు మత్స్య శాఖ మంత్రివర్యులు కింజారపు అచ్చెన్నాయుడు గార్లని కలసి రైల్వేకోడూరు, రాజంపేట అభివృద్ధి విషయాలపై చర్చించిన మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి & రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ బత్యాల చంగల్ రాయుడు .



**ఈసందర్భంగాఆయన మాట్లాడుతూ**
రైల్వేకోడూరు,రాజంపేట నియోజకవర్గాలు జిల్లా, మెడికల్ కాలేజ్ లేకుండా పోయా, అన్నమయ్య డ్యాం వైసీపీ నాయకులు స్వలాభం కోసం తెగిపోయేలా చేసి ఎన్నో ప్రాణాలు పొట్టను పెట్టుకున్నారని ఇప్పటికీ చుట్టుపక్కల చాలా ప్రాంతాల్లో తాగునీరు సాగునీరు లేక ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. అలాగే రాజంపేట,రైల్వేకోడూరు నియోజకవర్గాలు అభివృద్ధిలో రాష్ట్రంలోనే చాలా వెనకబడి ఉన్నాయని ఈ రెండు నియోజకవర్గాల అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు. అలాగే పలు సమస్యలను వినతిపత్రాల రూపంలో కూడా బత్యాల గారు వివిధ శాఖల మంత్రులకు అందజేయగా దీనికి అందరూ మంత్రులు సానుకూలంగా స్పందించారని తెలిపారు.........,
ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు రాష్ట్ర నాయకులు సోమలరాజు చంద్రశేఖర్ రాజు, రాష్ట్ర కార్యదర్శి ఇడిమడకల కుమార్, రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి అద్దేపల్లి ప్రతాప్ రాజు, రాజంపేట పట్టణ అధ్యక్షుడు దగ్గుపాటి సుబ్రహ్మణ్యం నాయుడు, కస్తూరి సుధాకర్, సింగనమల నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

# 48వ వార్డు జై భారత్ నగర్ లో కుంగిన డ్రైనేజీ వ్యవస్థ

**♦వార్డు పర్యటనలో భాగంగా జై భారత్ నగర్ ప్రభావిత ప్రాంతాల్లో పర్యటన చేసిన గంకల కవిత అప్పారావు**
**♦జీవీఎంసీ అధికారులు,పారిశుధ్య కార్మికులతో తక్షణమే సంఘటన స్థలం పరిశీలన చేసి శుభ్రం చేయించిన గంకల**
**♦అతి త్వరలో డ్రైనేజీ నిర్మాణం చెప్పడతామని హామీ ఇచ్చిన గంకల కవిత అప్పారావు**

జనసముద్రం న్యూస్,కంచరపాలెం,
కప్పరాడ, విశాఖపట్నం,జూలై9,
అకాల వర్షాలు పట్ల గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ 48వ వార్డు పరిధిలో గల కొండ వాలు ప్రాంతం జై భారత్ నగర్ ప్రాంతంలో అకాల వర్షం పట్ల కొండ వాలు ప్రాంతంలో గల 36-92-297/8 డోర్ నెంబర్ ఇంటి వద్ద ఒక కాలువ వద్ద డ్రైనేజీ ఒక పక్కకు కుంగడం జరిగింది.ఆ విషయమై తెలుసుకున్న వెంటనే 48వ వార్డ్ కార్పొరేటర్,భారతీయ జనతా పార్టీ జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ గంకల కవిత అప్పారావు వార్డు పర్యటనలో భాగంగా జై భారత్ నగర్ ప్రాంతంలో హుట హుటిన సంఘటన స్థలానికి చేరుకొని



సంఘటనలను గమనించారు.తక్షణమే జీవీఎంసీ అధికారులు,ఇంజనీరింగ్అధికారులు,సచివాలయం సిబ్బంది,పారిశుధ్య సిబ్బందికి సమాచారం అందజేసి వారితో కలిసి తక్షణమే సంఘటన స్థలం పరిశీలించి ఎటువంటి ఇబ్బంది కలగకుండా శు భ్రంచేయించిఅతి త్వరలో నూతన డ్రైనేజీ,కాలువలు నిర్మాణం చెప్పడతామని అన్నారు.
ఈ సందర్భంగా వర్షాల వల్ల ఇబ్బందికర సంఘటనలను ఎదుర్కొంటున్నటువంటి ఇండ్లలో ఉన్న ప్రజలను చుట్టూ ప్రక్కల ప్రజలను అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా గంకల మాట్లాడుతూ 48వ వార్డు అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించడం జరుగుతుందని,వార్డు అభివృద్ధి కోసం జీవీఎంసీ కౌన్సిల్ లో వార్డు కార్పొరేటర్ గా పోరుబాట చేస్తూ వార్డు అభివృద్ధికి నిధులు తేవడం జరుగుతుందని,ఇందులో భాగంగా ఈరోజు జై భారత్ నగర్ లో కాలువ,డ్రైనేజీ ఒక పక్క భాగం కుంగడం జరిగిందని,ఈ సందర్భంగా సంబంధిత అధికారులతో కూడా చర్చించడం జరిగిందని,అధికారులు కూడా సంఘటన స్థలానికి వచ్చి సంఘటన స్థలాన్ని పరిశీలించడం జరిగిందని,భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్తతో వ్యవహరించేలా చూడాలని అధికారులను కోరారు.వర్షం ముప్పు తగ్గగానే యుద్ధ ప్రాతిపదికన పనులు ఏర్పాటు చేస్తామని గంకల కవిత అప్పారావు హామీ ఇచ్చారు. హుట హుటిన సంఘటన స్థలానికి చేరుకొని, అధికారులతో సంప్రదించి,నిర్మాణం కొరకు హామీ ఇచ్చిన గంకల కవిత అప్పారావు కృషి పట్ల జై భారత్ నగర్ గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

# చలో యాదాద్రి కలెక్టరేట్ కు పిలుపునిచ్చిన బిజెపి కిసాన్ మోర్చా

యాదాద్రి భువనగిరి జిల్లా
భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్,జూలై.09,
యాదాద్రి భువనగిరి జిల్లా బిజెపి కిసాన్ మోర్చా బుధవారం రోజున చలో యాదాద్రి కలెక్టరేట్ కు పిలుపునిచ్చింది.గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ రైతులకు ఇచ్చిన హామీలను ఎలాంటి షరతులు లేకుండా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం యాదాద్రి జిల్లా కలెక్టరేట్ ముందు దీక్ష చేయనున్నట్లు కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి వల్దాసు రాజు కాలభైరవ తెలిపారు.
బిజెపి శ్రేణులంతా తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు.




# వైద్యులు సిబ్బందిని నియమించాలి



జన్నారం మండల విలేకరి, జన సముద్రం న్యూస్, జూలై 9
జన్నారం ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బందిని నియమించాలని ఐద్వా మహిళా సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షురాలు పోతు విజయ శంకర్ కోరారు.
మంగళవారం సాయంత్రం జన్నారంలో ఆమె మాట్లాడుతూ జన్నారం ప్రభుత్వ ఆసుపత్రిలో ఒక వైద్యుడు, మూడు స్టాఫ్ నర్సులు, ఇతర వైద్య సిబ్బంది పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. దీంతో ప్రజలకు మంచి వైద్య సేవలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రభుత్వ ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న అన్ని పోస్టులను భర్తీ చేయాలన్నారు. అలాగే మానసిక వికలాంగులకు జన్నారం ప్రభుత్వ ఆసుపత్రిలోనే సదరం శిబిరాన్ని ఏర్పాటు చేయాలన్నారు.

# గ్రామ పంచాయతీ సిబ్బందికి రైన్ కోట్ పంపిణీ చేసిన కార్యదర్శి

జన్నారం,జనసముద్రం న్యూస్,జూలై 9:
జన్నారం మండలంలోని పొనకల్ గ్రామపంచాయతీలో మంగళవారం రోజున పంచాయతీ కార్యదర్శి రాహుల్ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులకు రైన్ కోట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు కలుగాకుండా రైన్ కోట్ పంపిణీ చేయడం జరిగిందని వర్షాకాలంలో కార్మికుల పనులకు ఆటంకం కలగకుండా ఉండడానికి రైన్ కోట్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో బిల్ కలెక్టర్ అనిల్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# అటవీ ఆంక్షలతో ఇబ్బందులు పడుతున్నారు



జన్నారం మండల విలేఖరి, జనసముద్రం న్యూస్, జూలై 9:
కవ్వాల్ అభయారణ్య అటవీ ఆంక్షలతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని జన్నారం పట్టణానికి చెందిన సామాజికవేత్త భూమాచారి అన్నారు. అటవీ ఆంక్షలు ఎత్తివేయాలని కోరుతూ భూమాచారి చేపట్టిన పాదయాత్ర మంగళవారం జన్నారం మండలంలోని చింతలపల్లి గ్రామంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అటవీ ఆంక్షలతో భారీ వాహనాలు రాక ప్రజలకు ఉపాధి దొరకడం లేదన్నారు. ఆంక్షలు ఎత్తి వేసే వరకు ప్రజలు ఉద్యమాలు చేయాలన్నారు.
ఈ కార్యక్రమంలో ఆంక్షలు ఎత్తివేత కమిటీ సభ్యులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# రైతాంగ సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

## -బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా జూలై.09,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో రైతుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి స్థానిక బిజెపి నాయకులతో కలిసి తహశీల్దార్ కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో నెలకొని ఉన్న రైతాంగ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు ఇంజమూరి ప్రభాకర్ నాయకులు పిట్టల అశోక్,సదానంద్ గౌడ్,శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# జంగాలపల్లి లో ఘనంగా సీత్ల భవాని పండగ సంబరాలు



జనసముద్రం న్యూస్ రిపోర్టర్ 09జూలై 2024
గంగారం మండలం జంగాలపల్లి గ్రామం లో తెలంగాణ వ్యాప్తంగా నిర్వహించే బంజారా లా సీతల భవాని పండగ ను గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమం లో గ్రామ పెద్దలు బానోత్ రవి బోడ శంకర్ సీతారాం నాయక్ మాజీ సర్పంచ్ ఈశ్లవత్ బాలకృష్ణ మలోత్ లాలు నాయక్ హరిలాల్ శివరామ్ నాయక్ సుమన్ సేవలాల్ అరుణ్ సంతోష్ రవి రవీందర్ తదితరులు పాల్గొన్నారు

# జోనల్ కమిషనర్ కు అల్వాల్ కార్పొరేటర్ వినతిపత్రం

అల్వాల్ జనసముద్రం న్యూస్ జూలై 09:
అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస రెడ్డి మంగళవారం కూకట్ పల్లి జోనల్ కార్యాలయంలో జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. డివిజన్ లో బాక్స్ డె డెయిన్ సిసి రోడ్ ఏర్పాటు పార్కుల సుందరీ కరణ కుక్కల బెడద, 2 సదస్సులో పూడికతీత పనుల పై చర్చించారు. ఇప్పటికీ మంజూరైన పెండింగ్ పనులపై చర్చించి వినతి పత్రం అందజేశారు.



# యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎనగండ్ల సుధాకర్ నియామకం



యాదాద్రి భువనగిరి జిల్లా (జూలై.09)
జనసముద్రం న్యూస్ బొమ్మలరామారం మండలానికి చెందిన ఎనగండ్ల సుధాకర్ ను యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు శివసేన రెడ్డి నియామక పత్రాన్ని అందజేశారు.తన నియామకానికి సహకరించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి,మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య,భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి,భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136,
janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram